




Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 83 | గురువారం 21 ఆగస్టు 2025 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




### భారత్‌పై అమెరికా సుంకాలు...

## చమురుపై 5 శాతం రష్యా డిస్కౌంట్ ఆఫర్

- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌కు అమెరికా షాక్
- భారత ఉత్పత్తులపై 50 శాతం భారీ సుంకాలు విధింపు
- భారత్‌కు 5 శాతం డిస్కౌంట్‌తో చమురు ఇస్తామన్న రష్యా
- అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గేది లేదన్న ప్రధాని మోదీ
- ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్న కొత్త టారిఫ్‌లు
- రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తామని స్పష్టం చేసిన భారత్

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం, ఆగస్టు 20

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా కఠిన వైఖరి అవలంబిస్తుండడం తెలిసిందే. భారత ఉత్పత్తులపై ఏకంగా 50 శాతం మేర భారీ సుంకాలను (టారిఫ్‌లను) విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ క్లిష్ట సమయంలో రష్యా తన చిరకాల మిత్రదేశం భారత్‌కు అండగా నిలిచింది. తాను సరఫరా చేసే చమురుపై అదనంగా

- మిగతా 2లో..



## రాజకీయాల్లో నైతిక విలువలు పెంచడమే లక్ష్యం

- 'ప్రధాని, సీఎంలు, మంత్రుల తొలగింపు బిల్లు'పై క్లారిటీ ఇచ్చిన అమిత్ షా
- జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కొత్త బిల్లులు
- లోక్‌సభలో మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టిన అమిత్ షా
- అరెస్టయిన 30 రోజుల్లో బెయిల్ రాకపోతే పదవిలో కొనసాగేందుకు అనర్హులు
- బెయిల్ లభించిన తర్వాతే తిరిగి పదవులు చేపట్టేందుకు అవకాశం

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం, ఆగస్టు 20

జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కేంద్రం కొత్త బిల్లు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు భగ్గుమంటున్నాయి.

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


### ప్రజాస్వామ్య విలువలకు

## ఇది గొడ్డలిపెట్టు

- మంత్రుల తొలగింపు బిల్లుపై రాహుల్ గాంధీ స్పందన
- అరెస్ట్ అయిన మంత్రులను తొలగించే బిల్లుపై తీవ్ర వివాదం
- ఇది రాజకీయ కక్ష సాధింపులకు దారితీస్తుందని ఆందోళన
- పారదర్శకత కోసమేనని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం
- ప్రస్తుతం పార్లమెంటులో బిల్లుపై కొనసాగుతున్న చర్చలు



న్యూఢిల్లీ – సూర్య వాస్తవం, ఆగస్టు 20

క్రిమినల్ కేసుల్లో అరెస్ట్ అయిన మంత్రులను వెంటనే పదవి నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న

- మిగతా 2లో..

### ఆ వర్గాలకు ఆరు శాతం

## అంతర్గత రిజర్వేషన్లు

- సభలో ముఖ్యమైన ప్రకటన చేసిన సీఎం సిద్ధరామయ్య

బెంగళూరు – సూర్య వాస్తవం, ఆగస్టు 20

రాష్ట్రంలో అంతర్గత రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపిన కార్యకర్తలపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం సిద్ధరామయ్య తెలిపారు. అంతర్గత రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్రంలోని దళిత సమాజం దీర్ఘకాలంగా చేస్తున్న డిమాండ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం తలొగ్గింది. ఎడమచేతి వాటం, కుడిచేతి వాటం వర్గాలకు 6 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బుధవారం అసెంబ్లీలో ప్రకటించారు. దీంతో, దశాబ్దాలుగా దళితుల



డిమాండ్ నెరవేరింది. బుధవారం విధాన సభలో మాట్లాడిన సీఎం సిద్ధరామయ్య, నిన్న జరిగిన ప్రత్యేక మంత్రివర్గ సమావేశంలో అంతర్గత రిజర్వేషన్ల

- మిగతా 2లో..

## యువతకు రాజీవ్ గొప్ప స్ఫూర్తి

- రాహుల్ ప్రధానైతే 21 ఏండ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే హక్కు
- రాజీవ్‌గాంధీ జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్– సూర్య వాస్తవం, ఆగస్టు 20

దేశ యువతకు రాజీవ్‌గాంధీ గొప్ప స్ఫూర్తి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన తన ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. పారదర్శక పరిపాలన అందించేందుకు సాంకేతికతను జోడించాలంటూ ముందుగానే ఆయన ఆలోచన చేశారని తెలిపారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం కల్పించారని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకుని 21 ఏండ్లు నిండిన వారు శాసనసభకు పోటీ చేసేలా చట్టాన్ని సవరించేందుకు కృషి చేస్తామన్నారు. ఆ కలలన్నీ సాకారం కావాలంటే దేశానికి ఆయన ప్రధాని కావాలని సీఎం ఆకాంక్షించారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్



అంబేద్కర్ సచివాలయం వద్ద రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లను కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటర్‌ను ఆయన దేశానికి

- మిగతా 2లో..



## అగ్ని-5 పరీక్ష విజయవంతం

- ఒడిశాలోని అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ప్రయోగం
- 5,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సత్తా
- అణ్వాయుధాలను మోసుకెళ్లగల సామర్థ్యం
- కచ్చితత్వంతో లక్ష్యాన్ని తాకినట్లు తెలిపిన అధికారులు
- రక్షణ రంగంలో భారత్ మరో కీలక ముందడుగు

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం, ఆగస్టు 20

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన అణ్వస్త్ర సామర్థ్యం గల అగ్ని-5 బాలిస్టిక్ క్షిపణిని బుధవారం విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి

2లో

### ఇళ్లు లేని పేదలను గుర్తించేందుకు

## 15 రోజుల్లో సర్వే పూర్తవ్వాలి

- గృహ నిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- వచ్చే ఏడాది మార్చి కల్లా 10 లక్షల ఇళ్ల నిర్మాణం
- నెల రోజుల్లో 3 లక్షల కుటుంబాలకు గృహప్రవేశాలు

అమరావతి– సూర్య వాస్తవం, ఆగస్టు 20

రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలని... ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించిన ముఖ్యమంత్రి... వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గృహ ప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. బుధవారం నాడు సచివాలయంలో



గృహ నిర్మాణ శాఖపై అధికారులతో సమీక్షించిన సీఎం.... రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు.

**త్వరలో 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919 కోట్ల చెల్లింపు**

రాష్ట్రానికి పీఎంఏవై(అర్బన్)బీఎల్సీ, పీఎంఏవై (గ్రామీణ్), పీఎం జన్ మన్ కింద మొత్తం 18,59,504

- మిగతా 2లో..



### శ్రీశైలంలో అటవీ అధికారులపై

## టీడీపీ ఎమ్మెల్యే దాడి!

- టీడీపీ ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు!
- సిబ్బందిని కిడ్నాప్ చేసి చితకబాదారని తీవ్ర ఆరోపణలు
- పులి హత్య కేసులో పెట్రోలింగ్ చేస్తుండగా ఈ ఘటన
- ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్.. దర్యాప్తునకు ఆదేశం
- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సిబ్బందిపై దాడిని ఖండించిన సంఘాలు

2లో

## ప్రజాస్వామ్య విలువలకు
# ఇది గొడ్డలిపెట్టు

(మొదటిపేజీ తరువాయి)

బిల్లు తీవ్ర దుమారం రేపుతోంది. ఈ బిల్లు దేశాన్ని మధ్యయుగంలోకి నెట్టివేస్తుందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపులకు అవకాశం ఇస్తుందని ఆయన ఆరోపించారు. బుధవారం నాడు ఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "అరెస్ట్ అయినంత మాత్రాన నేరం రుజువైనట్లు కాదు. కానీ ఈ బిల్లు ద్వారా ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు పాల్పడే ప్రమాదం ఉంది. ఇది న్యాయవ్యవస్థ స్వేచ్ఛను హరించడమే. అధికారం న్యాయాన్ని శాసించే పరిస్థితులు తలెత్తుతాయి" అని హెచ్చరించారు. అయితే, ఈ విమర్శలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటూ, అరెస్ట్ అయిన వ్యక్తి మంత్రి పదవిలో కొనసాగడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది.
రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమ గొంతు నొక్కేందుకే కేంద్రం ఇలాంటి చట్టాలు చేస్తోందని ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం పార్లమెంటులో ఈ బిల్లుపై చర్చ జరుగుతుండగా, రాబోయే రోజుల్లో దీని భవితవ్యం తేలనుంది. ఈ బిల్లు చట్టంగా మారితే, దేశ రాజకీయాల్లో మంత్రుల అధికారాలు, బాధ్యతలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ఆ వర్గాలకు ఆరు శాతం
# అంతర్గత రిజర్వేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

అమలుకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఎడమచేతి వాటం సామాజిక వర్గానికి 6 శాతం, కుడిచేతి వాటం సామాజిక వర్గానికి 6 శాతం, ముట్టడి సామాజిక వర్గానికి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించారు. జస్టిస్ నాగమోహన్ దాస్ నివేదిక సిఫార్సులను కొన్ని మార్పులతో అంతర్గత రిజర్వేషన్లకు సంబంధించి రూపొందించామని, రిజర్వేషన్లను ఎ, బి, సిలుగా వర్గీకరించి పంపిణీ చేశామని, దీని ద్వారా దశాబ్దాల పోరాటానికి మా ప్రభుత్వం న్యాయం చేసిందని ముఖ్యమంత్రి అన్నారు. "అంతర్గత రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్డ్ కులాలకు అంతర్గత రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశం ఉంది. షెడ్యూల్డ్ కులాలను ఉప-వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొంది. రాజ్యాంగ సమానత్వ సూత్రాన్ని ఉల్లంఘించకుండా అంతర్గత రిజర్వేషన్లకు అవకాశం ఉందని పేర్కొంది" అని సిద్ధరామయ్య వివరించారు.
ఇదిలా ఉండగా, అంతర్గత రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపిన కార్యకర్తలపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం సిద్ధరామయ్య సభలో తెలిపారు. అంతర్గత రిజర్వేషన్లు అమలు చేయబడ్డాయి, నియామక ప్రక్రియ ప్రారంభించబడుతుంది మరియు వయోపరిమితిని ఒకసారి సడలించాలని నిర్ణయించబడింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో ఏదైనా మార్పు అవసరమైతే, జాతీయ జనాభా లెక్కల సమయంలో డేటా ఆధారంగా మార్పులు చేయడానికి మేము కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. జస్టిస్ నాగమోహన్ దాస్ నివేదికలో 5 విభాగాలు ఉన్నాయి. అయితే, ప్రభుత్వం దీనిని 3 గ్రూపులుగా వర్గీకరించింది. 18 కులాలు కలిగిన ఎడమచేతి వాటం సమాజానికి (%బాజ% లెఫ్ట్) 6 శాతం రిజర్వేషన్ మరియు 20 కులాలు కలిగిన కుడిచేతి వాటం సమాజానికి (%బాజ% రైట్) 6 శాతం రిజర్వేషన్. 63 కులాలు కలిగిన ఇతర వర్గాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## భారత్‌పై అమెరికా సుంకాలు...
# చమురుపై 5 శాతం
# రష్యా డిస్కౌంట్ ఆఫర్

(మొదటిపేజీ తరువాయి)

5 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ఈ కొత్త టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని వైట్ హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో తీవ్ర ఆరోపణలు చేశారు. "రష్యా నుంచి చమురు కొని, దాన్ని శుద్ధి చేసి అధిక విలువ కలిగిన ఉత్పత్తులుగా మార్చడం ద్వారా భారత్ మాస్కోకు డాలర్లు అందజేస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. రష్యాపై ఒత్తిడి పెంచి, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడానికే ఈ చర్యలు తీసుకుంటున్నామని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు. అమెరికా నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ చర్యలు "అన్యాయమైనవి, చట్టవిరుద్ధమైనవి" అని పేర్కొంది. ఈ ఆర్థిక ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని, దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ సుంకాల వల్ల టెక్స్‌టైల్స్, సముద్ర ఉత్పత్తులు, లెదర్ వంటి కీలక రంగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత కొన్నేళ్లుగా భారత్, రష్యా మధ్య చమురు వాణిజ్యం గణనీయంగా పెరిగింది. ఉక్రెయిన్ యుద్ధానికి ముందు కేవలం 0.2 శాతంగా ఉన్న రష్యా చమురు దిగుమతులు, 2023 నాటికి 40 శాతానికి చేరాయి. ప్రస్తుతం భారత్ చమురు అవసరాల్లో సుమారు 35 శాతాన్ని రష్యానే తీరుస్తోంది. తక్కువ ధరలకు చమురు లభించడం వల్ల గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో భారత్ దాదాపు 13 బిలియన్ డాలర్లు ఆదా చేసుకోగలిగింది. ఈ నేపథ్యంలో, రష్యా ఛార్జ్ డి అఫైర్స్ రోమన్ బాబుష్కిన్ మాట్లాడుతూ, అమెరికా మార్కెట్‌లో భారత ఉత్పత్తులకు ఇబ్బందులు ఎదురైతే, ఆ భారత ఉత్పత్తులను రష్యా మార్కెట్ స్వాగతిస్తుందని తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం ఏడు రెట్లు పెరిగిందని, అమెరికా ఆంక్షలు ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని ఆయన అన్నారు. త్వరలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ రష్యా పర్యటనలో ఈ అంశంపై మరింతగా చర్చించే అవకాశం ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్, అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం పడినప్పటికీ, దేశ ఇంధన భద్రత, ఆర్థిక స్థిరత్వానికే భారత్ ప్రాధాన్యత ఇస్తోంది.

# యువతకు రాజీవ్ గొప్ప స్ఫూర్తి

(మొదటిపేజీ తరువాయి)

పరిచయం చేశారని గుర్తు చేశారు. టెలికాం రంగంలో ఆయన విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. ఆయన స్ఫూర్తితోనే ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి పునాది పడిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళతామన్నారు. సంక్షేమం, అభివృద్ధితోపాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. రాజీవ్‌గాంధీ స్ఫూర్తితో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే వరకు విశ్రమించబోమని చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మెన్లు, కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.

## ఇళ్లు లేని పేదలను గుర్తించేందుకు
# 15 రోజుల్లో సర్వే పూర్తవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇళ్లు మంజూరు కాగా... వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి.

ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది.

పీఎం జన్ మన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్దిదారులు ఇంకా గృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు.

**తుది దశకు 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం**

2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి.

వీటిలో 300 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది.

# రాజకీయాల్లో నైతిక విలువలు పెంచడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లుపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలను పునరుద్ధరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక బిల్లు తెచ్చిందని స్పష్టం చేశారు. అరెస్ట్ అయి జైల్లో ఉన్న వ్యక్తులు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు వంటి ఉన్నత రాజ్యాంగ పదవుల్లో కొనసాగకుండా నిరోధించేందుకు ఉద్దేశించిన మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు వెల్లడించారు. స్పీకర్ అనుమతితో సభ ముందు ఈ బిల్లులను ఉంచినట్లు ఆయన తెలిపారు.

**బిల్లుల్లోని ప్రధాన నిబంధనలు ఇవే: అమిత్ షా**

**1. జైల్లో ఉంటే పదవిలో కొనసాగలేరు**

ఏదైనా కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న వ్యక్తి.. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిగా గానీ, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రిగా గానీ తన విధులను నిర్వర్తించలేరు. వారు తమ పదవిలో కొనసాగడాన్ని ఈ బిల్లులు పూర్తిగా నిరోధిస్తాయి.

**2. 30 రోజుల గడువు**

అరెస్టయిన రాజకీయ నాయకుడు 30 రోజుల్లోగా బెయిల్ పొందడంలో విఫలమైతే, 31వ రోజున వారిని పదవి నుంచి తప్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి వారిని తొలగించకపోతే, చట్టప్రకారం వారు ఆ పదవిలో కొనసాగే అర్హతను వాటంతట అవే కోల్పోతారు. అయితే, న్యాయ ప్రక్రియ ద్వారా బెయిల్ పొందిన తర్వాత తిరిగి వారిని ఆ పదవుల్లో నియమించేందుకు అవకాశం ఉంటుంది.

**3. నైతిక విలువల పరిరక్షణే లక్ష్యం**

రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, నేతలు అరెస్ట్ అయిన తర్వాత కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేయరని బహుశా మన రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇటీవల కాలంలో కొందరు ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయినా రాజీనామా చేయకుండా జైలు నుంచే ప్రభుత్వాలను నడుపుతున్న దిగ్భ్రాంతికరమైన సంఘటనలు దేశం చూసిందని ఆయన గుర్తుచేశారు. ఈ జాడ్యంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, రాజకీయాల్లో దిగజారుతున్న ప్రమాణాలను దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లులను తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు.
ఈ సందర్భంగా, ఒక మంత్రి, ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం సరైనదేనా? అనే విషయాన్ని దేశ ప్రజలు తేల్చుకోవాలని అమిత్ షా అన్నారు.

## శ్రీశైలంలో అటవీ అధికారులపై
# టీడీపీ ఎమ్మెల్యే దాడి!

- టీడీపీ ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు!
- సిబ్బందిని కిడ్నాప్ చేసి చితకబాదారని తీవ్ర ఆరోపణలు
- పులి హత్య కేసులో పెట్రోలింగ్ చేస్తుండగా ఈ ఘటన
- ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్.. దర్యాప్తునకు ఆదేశం
- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సిబ్బందిపై దాడిని ఖండించిన సంఘాలు

**అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 20**

నంద్యాల జిల్లా శ్రీశైలంలో అధికార పార్టీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ప్రభుత్వ ఉద్యోగులపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే బి. రాజశేఖర రెడ్డి, ఆయన అనుచరులు తమను కిడ్నాప్ చేసి, గంటల తరబడి దాడి చేశారని అటవీ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే, శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలోని నెక్కంటి ఫారెస్ట్ రేంజ్‌లో పనిచేస్తున్న కొందరు అధికారులు మంగళవారం రాత్రి విధుల్లో ఉన్నారు. పులి హత్యకు సంబంధించిన కేసులో భాగంగా చెక్-పోస్ట్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డి తన అనుచరులతో అక్కడికి చేరుకున్నారని బాధితులు తెలిపారు. ఆ సమయంలో తమపై తీవ్ర స్థాయిలో దూషణలకు దిగారని, "మా ప్రభుత్వమే అధికారంలో ఉంది.. అయినా మా ఆదేశాలు పాటించరా, మాకు సహకరించరా?" అంటూ బెదిరించారని వాపోయారు.

అనంతరం డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామ్ నాయక్, బీట్ ఆఫీసర్లు గురువయ్య, మోహన్ కుమార్, డ్రైవర్ కరీముల్లాను బలవంతంగా ప్రభుత్వ వాహనంలోకి ఎక్కించుకుని కిడ్నాప్ చేశారని బాధితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. స్వయంగా ఎమ్మెల్యేనే వాహనం నడుపుతూ, తెల్లవారుజామున 2 గంటల వరకు ఆ ప్రాంతంలో తిప్పుతూ దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు సమాచారం అందించి, శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ దాడికి నిరసనగా సున్నిపెంట, శ్రీశైలం, దొర్నాల, యర్రగొండపాలెం ప్రాంతాల్లో చెంచు గిరిజనులు ఆందోళన చేపట్టారు. అటవీ అధికారుల సంఘం ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. బాధితుల్లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల వారు ఉన్నారని, ఈ విషయాన్ని అటవీ శాఖ మంత్రిగా ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఘటన గురించి సీనియర్ అధికారులతో మాట్లాడి పూర్తి నివేదిక కోరారు. తక్షణమే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని ఆయన ఆదేశించినట్లు తెలిసింది. మరోవైపు, ఈ ఘటనపై ప్రతిపక్ష వైసీపీ స్పందించింది. టీడీపీ ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డి మద్యం మత్తులో అధికారులపై దాడి చేశారని, గిరిజన సిబ్బంది ని వేధించారని ఆరోపించింది. ఇది అధికార పార్టీ నేతల అరాచకాలకు నిదర్శనమని విమర్శించింది.

## అగ్ని-5 పరీక్ష
# విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

సాయంత్రం 7:30 గంటల సమయంలో ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ క్షిపణి నిర్దేశిత లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించి తన సత్తాను చాటింది. సుమారు 5,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగల సామర్థ్యం అగ్ని-5 సొంతం. ఈ ప్రయోగ సమయంలో క్షిపణి పనితీరు, వేగం, ట్రాకింగ్ వ్యవస్థలు వంటి అన్ని సాంకేతిక అంశాలను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అనుకున్న విధంగానే క్షిపణి అన్ని ప్రమాణాలను విజయవంతంగా అందుకుందని అధికారులు ధ్రువీకరించారు. డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు, సైనిక ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈ పరీక్ష సజావుగా సాగింది. భారత రక్షణ వ్యవస్థలో అగ్ని-5 క్షిపణి అత్యంత కీలకమైనదిగా పరిగణిస్తారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అయిన ఇది, అణ్వాయుధాలను మోసుకెళ్లే సామర్థ్యంతో దేశ రక్షణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. ఈ విజయవంతమైన పరీక్షతో రక్షణ సాంకేతికతలో స్వావలంబన దిశగా భారత్ మరో బలమైన అడుగు వేసినట్లయిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తాజా విజయంపై డీఆర్‌డీఓ శాస్త్రవేత్తల బృందాన్ని పలువురు ఉన్నతాధికారులు అభినందించారు.

## విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తే
# చర్యలు తప్పవు

- శ్రీశైలం అడవిలో ఫారెస్ట్ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి ఘటన
- ఘటనపై తీవ్రంగా స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఎమ్మెల్యే, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారణకు ఆదేశం

**అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 20**



ప్రభుత్వ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలో బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ ఉద్యోగులతో ఘర్షణకు దిగి, దాడికి పాల్పడ్డ ఘటన గురించి శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఘటనల్లో శాసనసభ్యుడు, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారించి సవివరంగా నివేదిక ఇవ్వాలని ఆదేశించాను. బాధ్యులపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని స్పష్టంగా చెప్పాను.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం... చట్టాలను అతిక్రమించి క్రిమినల్ చర్యలకు పాల్పడి ఏ స్థాయిలో ఉన్నవారినైనా ఉపేక్షించకూడదని, ఇందుకు ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా ఒకటే అని, అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది.'మేము తప్పు చేసినా బాధ్యులను చేయమని రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నేను కూడా శాసనసభలో స్పష్టంగా చెప్పాం. నిబద్ధతతో, నియంత్రణతో విధులు నిర్వర్తిస్తున్నాం. కాబట్టి ప్రజా జీవితంలో ఉన్నవారు ముందుగా తమను తాము నియంత్రించుకోవాలి. ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించేవారు ఏ స్థాయిలో ఉన్నా చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు.

# సంపాదకీయం




## మన బలం.. బలగం అంతా అదే

ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా ఇచ్చిన 'మేడిన్ ఇండియా' పిలుపు దేశ పౌరులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. భారతీయ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించాలని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో భారతీయుం.. భారత వస్తువులనే కొందాం అనే నినాదం విస్తృతమవుతోంది. జనంలోకి వెళ్తోంది. పండుగల వేళ.. ఇది శుభ పరిణామమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రాజ్యాంగం పౌరులకు హక్కులను అందించినట్లే, ప్రాథమిక బాధ్యతలను కూడా నిర్దేశించింది. రోడ్లు, డ్రైనేజీ బాగోలేకపోతే.. వ్యవస్థలను, అధికారులను, రాజకీయ నాయకులను తిట్టుకుంటాం. ఇలాగైతే దేశం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందంటూ ఆవేదన చెందుతాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. అయితే, మన హక్కుల కోసం ఎలాగైతే గొంతెత్తుతామో.. దేశానికి అవసరమైనప్పుడు మన వంతు కర్తవ్యం నిర్వర్తించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతల గురించి చిన్నప్పుడు పాఠశాలలోనే చదువుకున్నాం. అయితే, ఆ బాధ్యతలను పాటించాలనే విషయం మర్చిపోతుంటాం. దేశానికి అండగా నిలబడాలని ప్రధాని నరేంద్ర మోదీ.. ఆగస్టు 15న ఎర్రకోట వేదికగా ప్రజలకు పిలుపునిచ్చారు. 'మేడిన్ ఇండియా' వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు.భారతీయ వస్తువులను వాడితేనే, దేశం ఆత్మ నిర్భరత సాధిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అయితే, దేశ అభివృద్ధిలో పౌరుల బాధ్యత కూడా కీలకమని ప్రధాని మోదీ గుర్తు చేశారు. 'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ఉద్యోగ అవకాశాలను సృష్టించడం సాధ్యమవుతుంది. ఈ బాధ్యతను ప్రతి పౌరుడు స్వీకరించాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో అనేక రంగాల్లో ఉత్పత్తులను తయారు చేస్తున్న స్థానిక బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. నిత్యావసర వస్తువుల నుంచి ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఔషధాల వరకు వివిధ రకాల ఉత్పత్తులను భారతీయ కంపెనీలు అందిస్తున్నాయి. వస్తువులు కొనుగోలు చేసే ముందు 'మేడ్ ఇన్ ఇండియా' లేబుల్‌ను తనిఖీ చేయడం ద్వారా స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వవచ్చు.'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. ఈ చర్య దేశంలో డబ్బు రొటేషన్‌ను పెంచుతుంది, ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది, నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుంది. స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ పెరిగితే, కంపెనీలు ఉత్పత్తిని విస్తరించి, మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాయి. ఇది దేశ జీడీపీని పెంచడమే కాక, రూపాయి విలువను బలోపేతం చేస్తుంది. అదనంగా, దిగుమతులపై ఆధారపడటం తగ్గడం వల్ల విదేశీ మారక నిల్వలు రక్షించబడతాయి. స్థానిక బ్రాండ్లకు మద్దతు ఇవ్వడం వల్ల కంపెనీలు ఆవిష్కరణలు, పరిశోధనలలో ఎక్కువ పెట్టుబడులు పెడతాయి, దీనివల్ల ఉత్పత్తుల నాణ్యత మెరుగవుతుంది. ఇది భారతీయ కంపెనీలను అంతర్జాతీయంగా పోటీపడే స్థాయికి తీసుకెళ్తుంది.చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులు, ముఖ్యంగా చవకైన ఎలక్ట్రానిక్స్, గ్యాడ్జెట్స్, భారతీయ మార్కెట్లో గణనీయమైన స్థానాన్ని ఆక్రమించాయి. ఇవి కొనుగోలు చేయడం వల్ల దేశ ఆర్థిక వనరులు విదేశాలకు వెళ్తాయి, స్థానిక కంపెనీలకు నష్టం కలుగుతుంది. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దిగుమతి వస్తువులకు బీఐఎస్ ప్రమాణాలను తప్పనిసరి చేస్తోంది. చైనా వస్తువులకు బదులుగా 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా స్థానిక పరిశ్రమలను రక్షించడమే కాక, దేశ ఆర్థిక స్వావలంబనను పెంపొందించవచ్చు.'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను కొనుగోలు చేయడం కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును రూపొందించే బాధ్యత. ప్రతీ కొనుగోలు నిర్ణయం దేశంలో ఉపాధి, ఆవిష్కరణ, ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ కొనుగోళ్లలో 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' తనిఖీ చేయడం ద్వారా పౌరులు తమ వంతు కృషి చేయవచ్చు. ప్రధాని మోదీ ఆశయం సాకారం కావాలంటే, ప్రతి భారతీయుడు ఈ బాధ్యతను స్వీకరించాలి.ఈ బ్రాండ్స్ మాత్రమే కాకుండా.. మనం ఏ వస్తువు తీసుకున్నా.. దాదాపు భారతీయ కంపెనీలు దాన్ని తయారు చేస్తున్నాయి. వస్తువులు తీసుకునే ముందు దానిపై 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' చూడాలి. భారత్‌లో ఉత్పత్తి అయితే, ఇక్కడ 'మేడ్ ఇన్ ఇండియా' అని ఉంటుంది. ఆన్‌లైన్‌లో కూడా కంట్రీ ఆఫ్ ఆరిజన్ ఉంటుంది. విదేశీ బ్రాండ్స్ అయినా.. దానిపై మేడ్ ఇన్ ఇండియా అని ఉంటే.. ఆ వస్తువులు కూడా తీసుకోవచ్చు.మేడిన్ ఇండియా వస్తువులు కొంటే.. వాటికి డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా వాటిని కంపెనీలు ఎక్కువ ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. దీని కోసం ఆయా కంపెనీలు ఉద్యోగులను పెంచుకోవాల్సి ఉంటుంది. అలా ఉద్యోగులను నియమించుకుని కంపెనీలు ప్రొడక్షన్ పెంచితే.. ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉపాధి లభిస్తుంది. నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. ఎక్కువ మంది దగ్గర డబ్బులు ఉంటే.. ఎక్కువ వస్తువులు కొనుగోలు చేయొచ్చు.మేడిన్ ఇండియా' వస్తువు కొనాలనుకున్నప్పుడు.. కేవలం ఒక ప్రొడక్ట్ మాత్రమే కొనడం లేదనే విషయం గుర్తుంచుకోవాలి. ఆత్మ నిర్భర, సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన భారత్ కోసం ఒక్కో ఇటుక పేరుస్తున్నట్లే. ప్రపంచ దేశాలతో పోటీ పడి భారత్ సూపర్ పవర్‌గా ఎదగాలంటే.. మనం ఈ పని చేయక తప్పదు.

### తన ఇంటి పేరునే టైగర్‌గా మార్చుకున్న

# గొప్ప ప్రజానాయకుడు ఆలె నరేంద్ర

## -నేడు కేంద్ర మాజీ మంత్రి టైగర్ ఆలె నరేంద్ర జయంతి

తన ఇంటి పేరునే టైగర్ గా మార్చుకున్న గొప్ప ప్రజానాయకుడు ఆలె నరేంద్ర ..ఆయన 1946, ఆగష్టు 21న హైదరాబాదులోని నారాయణగూడలో పుష్పవతి, రామలింగం దంపతులకు జన్మించారు. స్థానికంగా హైదరాబాదులోనే ఉస్మానియా విశ్వ విద్యాలయంలో బియస్సీ పూర్తిచేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ క్రియాశీలక కార్యకర్తగా పదిహేడేళ్ల వయసులో రాజకీయాల్లోకి వచ్చారు. సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో పాల్గొని తీహార్ జైల్లో నెలపాటు శిక్షననుభవించారు. 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి 18 నెలలపాటు జైల్లో ఉన్నారు. 1969-1972 వరకూ జన్‌సంఘ్‌కు ఫుల్‌టైమర్‌గా పని చేశారు. జనసంఘ్ జనతా పార్టీలో విలీనమైన తర్వాత 1980లో మొదటిసారిగా ఆ పార్టీ అభ్యర్థిగా హైదరాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ విభాగములో చెప్పుకోదగిన పాత్ర పోషించారు. నరేంద్ర 2004 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీ నుండి బయటికి వచ్చి ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకై తెలంగాణ సాధన సమితి అనే ఒక రాజకీయ వేదికను ప్రారంభించాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం పతాకస్థాయిలో ఉన్న దశలో తను స్థాపించన వేదికను కె.చంద్రశేఖరరావు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో విలీనం చేశారు. ప్రారంభం నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన నరేంద్ర 1983 నుంచి 1994 మధ్యకాలంలో భారతీయ జనతా పార్టీ తరఫున ఆంధ్రప్రదేశ్ శాసన సభకు హిమాయత్‌నగర్ నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎన్నికైనాడు. 1978లో ఖైరతాబాదు




నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన పి.జనార్థనరెడ్డి చేతిలో కేవలం 659 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1980లో హైదరాబాదు లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన కె.ఎస్.నారాయణ చేతిలో పరాజయం పొందారు. 1983లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి పి.ఉపేంద్ర పై గెలుపొంది శాసనసభలో అడుగుపెట్టారు. 1985లో మళ్ళీ అదే స్థానం నుంచి పోటీ చేసి కె.ప్రభాకరరావుపై గెలుపొందాడు. 1992లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గంలో గెలుపొంది మూడవసారి శాసన సభలో అడుగుపెట్టాడు. 1994లో తెలుగుదేశం పార్టీకి చెందిన కృష్ణయాదవ్ పై ఓడిపోయాడు. 1999లో భారతీయ జనతా పార్టీ తరఫున లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీకి చెందిన బాగారెడ్డిపై విజయం సాధించి తొలిసారి లోక్‌సభ సభ్యులైయ్యారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీలో మంచి పేరు సంపాదించుకొని అభిమానులచే టైగర్‌గా పిలుపించుకున్నాడు. ప్రత్యేక తెలంగాణా వాదంతో కె.చంద్రశేఖర్ రావు ప్రారంభించిన పార్టీలో చేరి ఆ పార్టీలో రెండో ముఖ్య నాయకుడిగా వ్యవహరించారు. 2004లో మళ్ళీ మెదక్ నియోజకవర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసి భారతీయ జనతా పార్టీకు చెందిన పి.రామచంద్రారెడ్డిపై 1,23,756 ఓట్ల మెజారిటీతో గెలిచి రెండో పర్యాయం లోక్‌సభలో అడుగుపెట్టడమే కాకుండా మే 23 న కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిపదవిని పొందారు.నకిలీ వీసా కేసులో చిక్కుకొని ఏప్రిల్ 2007లో తెలంగాణా రాష్ట్ర సమితి నుంచి బహిష్కృతుడై , ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి (నరేంద్ర) అనే కొత్త పార్టీని స్థాపించాడు. ఆ పార్టీకి జనాదరణ లభించకపోవడంతో 2008 జనవరి 8న హైదరాబాదులో మాయావతి సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు. అమెరికాతో అణుఒప్పందం విషయంలో వామపక్షాలు యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకున్న పిదప జరిగిన పరిణామాలతో నరేంద్ర యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ఆ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2009 ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైయ్యాడు. అనంతర కాలంలో భారతీయ జనతా పార్టీలో చేరి పనిచేశాడు. అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌కు చెందిన నాంపల్లి లోని కేర్ ఆసుపత్రిలో ఏప్రిల్ 9, 2014న పరమపదించారు

# ఖజానాకు భారంగా తాయిలాలు



**విజయవాడ - సూర్య వాస్తవం**

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల పేరుమీద జరుగుతున్న తాయిలాల పంపకం ఖజానాకు పెనుభారంగా మారుతోంది. గతంలో వైసిపి, ప్రస్తుత కూటమి పోటీపడి మరీ అప్పుల మీద అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నిజానికి అవసరంలో ఉన్న పేదలను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. కానీ దానకర్ణులు అనిపించుకోవడం కోసం సరైన రాబడి రాకుండానే ఇలా ప్రభుత్వాలు సంక్షేమ పథకాల కోసం అప్పుల మీద అప్పులు చేస్తూ వెల్ఫేర్ స్కీమ్ అమలు చేస్తున్న తీరు మేధావి వర్గాల్లో ఏపీ భవిష్యత్తుపై ఆందోళన పెంచుతోంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2024 లో దిగిపోయేసరికి కేవలం సంక్షేమ పథకాలు కోసం ప్రతి ఏటా 70 వేల కోట్ల వరకూ ఖర్చుపెట్టినట్టు ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. దీనికోసం వివిధ కార్పొరేషన్లలోని డబ్బులు సైతం వాడేసారని, ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి మరీ అప్పులు తెచ్చారని టిడిపి, జనసేన తీవ్రంగా ఆరోపించేవి. ఏపీలో అభివృద్ధి పూర్తిగా పడకేసింది అనేది వారి ప్రధాన విమర్శ గా ఉండేది. అమ్మ ఒడి, నాడు -నేడు లాంటి పథకాల వల్ల చాలామందికి మేలు జరిగిన మాట వాస్తవమే అయినా మిగిలిన అనేక పథకాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది అనేది చాలామంది ఎనలిస్ట్ లు, ఆర్థిక వేత్తల అభిప్రాయం. అటు అమరావతి పక్కకు పోయి, మూడు రాజధానుల వ్యవహారం బెడిసి కొట్టి, పోలవరం ప్రాజెక్టు అతిగతీ లేని పరిస్థితుల్లో పడి పోవడంతో చివరికి సంక్షేమ పథకాలు సైతం జగన్ ప్రభుత్వాన్ని కాపాడలేకపోయాయి. అప్పట్లో రాష్ట్రం లోని రోడ్ల పరిస్థితులపై సామాన్యులు, ఆటో డ్రైవర్లు, వాహన దారులు తీవ్ర అసంతృప్తి వెళ్ళబుచ్చే వారు. విచిత్రంగా వీరిలో చాలామంది సంక్షేమ పథకాల లబ్ది దారులే కావడం విశేషం. అంటే ప్రజలకు సంక్షేమంతో పాటుగా అభివృద్ధి, కనీస సౌకర్యాలు ముఖ్యమనేది చాలా స్పష్టంగా పాలకులకు తెలియ జేసిన ఎన్నికల ఫలితాలు అవితెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రో డెవలప్మెంట్ లీడర్గా చంద్ర బాబు కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎన్ని విమర్శలు వచ్చినా ఆర్థిక పరమైన సంస్కరణలకు ఏమాత్రం వెనుకాడే వ్యక్తి కాదని చంద్రబాబు నాయుడు పేరు తెచ్చుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టడానికి ముఖ్యమైన కారణం ఇదే. 2024 ఎన్ని కల్లోనూ ప్రజలు చంద్రబాబుపై రాష్ట్ర అభివృద్ధి అనే యాంగిల్ లోనే ప్రధానంగా ఓట్లు వేశారు. కేవలం సంక్షేమ పథకాలు కోసమే అయితే ఆ ఓటు జగన్ కే వేసి ఉండేవారన్న అభిప్రాయం చాలా మంది రాజ కీయ నేతల నుండి వెలువడుతోంది. కానీ చంద్ర బాబు మాత్రం సంక్షేమ పథకాలలో కూడా తన ముద్ర చూపే దిశగా ఒకదాని వెంట ఒకటి పథకాలు అమలుచేసుకుంటూ వెళున్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే డెస్పరేషన్ తో ఇచ్చిన హామీలపై అప్పట్లోనే మేధావివర్గాల నుంచి విమర్శలు వెలువడ్డాయి. ముఖ్యంగా 20లక్షల మంది యువకులకు నెల నెలా 3000 చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు 1500 చొప్పున ఇస్తామన్న హామీలపై అవెలా సాధ్యమన్న విమర్శలు బలంగా వచ్చాయి. దానికి తగ్గట్టే ఇటీవల రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా " మహిళలకు 1500 చొప్పున ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలంటూ " ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి చెప్పకనే చెప్పారు. ఎన్నడూ లేనట్టు మూడు లక్షల ఇరవై రెండు వేల కోట్లతో ప్రవేశ పెట్టిన 2025-26 ఏపీ బడ్జెట్లో కూడా వీటి పై స్పష్టత ఇవ్వలేదు. అయిన ప్పటికీ బడ్జెట్లో అధిక భాగం సంక్షేమ పథకాలకు కేటాయించారు. ఏపీ జీవనాడి అయిన పోలవరానికి బడ్జెట్ లో కేటాయించింది 6300 కోట్లు మాత్రమే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నామని చెబుతూనే ఆర్థిక మంత్రి రెవిన్యూ లోటు 33 వేల కోట్లు, ద్రవ్య లోటు దాదాపు 80000 కోట్లుగా పేర్కొన్నారు. సంక్షేమ పథకాల మాట ఎలా ఉన్నా ఏపీ ప్రభుత్వం నుంచి ప్రజలు కోరుకుంటున్నవి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం, రాజధాని కి ఒక రూపం రావడం. వీటితోపాటు గుంతలు లేని రోడ్లు,లోపాలు లేని విద్య వైద్య సౌకర్యాలు. ప్రస్తుతం ఒకరిపై ఒకరు పోటీపడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు ప్రభుత్వం నుంచి కోరుకుంటున్న అంశాలకు అడ్డు కట్టుగా మారిపోయే ప్రమాదం లేకపోలేదని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఈ సంక్షేమ పథకాల హామీ లను మరింతగా పెంచే పనిలో కచ్చితంగా రాష్ట్రం లోని పార్టీలు పడతాయి. నిజం చెప్పాలంటే జగన్, చంద్ర బాబు ఒక విధమైన పులి స్వారీ చేస్తున్నారనే చెప్పాలి. సవారీ చెయ్యలేరు.. అలాగని కిందకు దిగనూ లేరు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉచిత హామీలతో పరుగులు పెట్టడంపై అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా చర్చించి ఒక కీలక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసిందని అభి ప్రాయపడ్డారు. సీనియర్ రాజకీయ వేత్త, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్. ఆయన ప్రస్తుతం జాతీయ పార్టీ బిజెపిలో సభ్యుడిగా ఉన్నారు. ఇలా అన్ని పార్టీలు ఉచితాలకు సంబంధించిన హామీ లపై ఒక బ్రేకుల్లేని విధానంతో ముందుకు సాగడం భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు చేటు చేయడంతో పాటు పేదలను మరింత పేదలుగా మార్చేసే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు.

### అసత్య ప్రచారాలు చేయడంలో

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిట్ట

## - మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఎద్దేవా

**శాంతిపురం - సూర్య వాస్తవం, ఆగస్టు 20 :** కూటమి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, పనులపై అసత్య ప్రచారాలు చేసి వైసిపి తన ఉనికిని కాపాడుకోవాలను కుంటుందని మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫేక్ ప్రచారాలకు కేరాఫ్ ఫ్యాక్టరీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మారిపోయిందని తెలిపారు.దాని అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వాటిని అమలు చేయడంలో దిట్ట అని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు.

ఈ వైసీపీ దిగజారుడు ప్రచారాలలో ముఖ్యంగా గతంలో ప్రకాశం బ్యారేజీ అంశంపై 70 గేట్లలో ఒకటి మొరాయిస్తే మిగిలిన 69 గేట్ల ద్వారా నీరు స్వేచ్ఛగా దిగువకు పోతుంటే పనిచేయని గేటు విజయవాడ మునిగి పోతుం దంటూ ప్రచారం చేశారని తెలిపారు. ఇలాగే అమరా వతిలో వరద నీటిని మళ్లించి పొన్నూరును ముంచేసారని ప్రచారం చేశారన్నారు.

బుడమేరులో వరద వచ్చినప్పుడు రైతుల పంట పొలాల మునిగిపోయాయని మామిడి రైతులకు ఎక్కడాలేని విధంగా గిట్టుబాటు ధర కల్పిస్తే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేశారని పేర్కొన్నారు పొగాకు రైతులు పాడైపోయిన పొగాకును తమ పొలాలకు ఎరువుగా వాడుకుంటే రైతులు గిట్టుబాటు ధర లేక తొక్కించాలని ప్రచారం చేశారన్నారు రాజధాని నిర్మాణంపై భ్రమరావతి అని కమ్మవారి రాజధానిని మునిగిపోతుందని ప్రపంచ బ్యాంకు అప్పు కూడా ఇవ్వలేదని కట్టడాలు గ్రాఫిక్స్ అని ప్రచారం చేశారన్నారు.వరద సహాయ చర్యల్లో ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తే దానిపై కూడా కొవ్వొత్తులు అగ్గిపెట్టెలకు 23 లక్షలు ఖర్చు పెడితే 23 కోట్లు ఖర్చుచేశారని అపద్ధపు ప్రచారాలు చేశారన్నారు. టీటీడీ చైర్మన్ క్రిస్టియన్ అంటూ ప్రచారం చేశారని, ఒంటిమిట్ట,పులివెందుల జెడ్పిటిసి ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ దేశంలో ఎక్కడో జరిగిన వీడియోలను ముడిపెట్టి ప్రచారం చేసి అభాసు పాలయ్యారన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతుల ఖాతాలలోకి డబ్బు పడితే డబ్బులే పడలేదంటూ ప్రచారం చేసిన నీచమైన తత్వం వైసీపీ నేతలు దన్నారు.

తన బాబాయ్ గొడ్డలి పోటు అంశంపై నారాసుర రక్త చరిత్ర అని ప్రచారం చేశారని కానీ ప్రజలు ఈ విషయాన్ని గమనించే కూటమి ప్రభుత్వానికి విజయం చేకూర్చి ప్రజా సేవకు అవకాశం ఇచ్చారన్నారు లేని పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందంటూ ప్రచారం చేశారని 32 మంది కమ్మ కులానికి చెందిన వారికి పోస్టింగ్ ఇచ్చారని డీఎస్పీ పోస్టింగ్ లపై కూడా ప్రచారం చేశారని తెలిపారు. ప్రజా వేదిక నిర్మాణానికి 9 కోట్లు ఖర్చు అయితే 900 కోట్లు ఖర్చు చేశారని సొంత పత్రికలోఫేక్ ప్రచారాలను చేసి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు.

# రెవెన్యూ అధికారులు నిబద్ధతతో పనిచేయండి

**- ప్రజా సమస్యలను నిర్దిష్ట కాల పరిమితిలోగా పరిష్కరించండి**
**- రెవెన్యూ అంశాల శిక్షణా కార్యక్రమంలో దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**





**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 20:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన విజ్ఞప్తులు, భూముల రీ సర్వే, భూమి రికార్డుల శుద్ధి, రికార్డుల అప్డేషన్ తదితర రెవెన్యూ అంశాల్లో అధికారులు నిబద్ధతతో వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి శుభ ఫంక్షన్ హాల్‌లో రెవెన్యూ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.రెవెన్యూ పరిపాలనలో పార దర్శకత, ఎగ్జిక్యూటివ్ మెజిస్టీరియల్ పవర్స్, భూమి రికార్డుల శుద్ధి భూ అక్రమణల నివారణ, ప్రజలతో వ్యవహరించే విధానంపాత భూ వివాదాల పరిష్కరించారు. తదితర అంశాలపై రెవెన్యూ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పలు అంశాలపై కీలక సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రెవిన్యూ అంశాలకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వీఆర్వోలు, తాసిల్దారులు, ఆర్డీఓలను ఆదేశించారు. ప్రతిరోజూ రెవెన్యూకు సంబంధించిన పనుల్లో కొంత గ్యాప్ కనిపిస్తోందని, సరైన పరిజ్ఞానం లేకపోవడం, తెలుసుకోవాలన్న జిజ్ఞాస లోపించడం వల్ల ఆలస్యాలు జరుగుతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. నూతన మార్పులను క్షుణ్ణంగా అధ్యయనం చేసుకుని త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన సమస్యల పరిష్కారంపై ఎన్నో మార్లు అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది వీఆర్వోల్లో మార్పు కనిపించడం లేదన్నారు. అర్జీలు మన చేతిలో ఉన్నప్పటికీ వాటిని క్షేత్రస్థాయిలో విచా రణ జరిపితే సులభంగా పరిష్కార మార్గాలు కనిపిస్తాయని తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక వీఆర్వోను కేటాయిం చినప్పటికీ గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిం చడంలో ఇబ్బందులు ఏమిటని కలెక్టర్ ప్రశ్నించారు. జిల్లాలో రీ సర్వే, జాయింట్ ఎల్పీఎంల సమ స్యలు అనేకం పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో 965 కుటుంబాలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతు న్నారన్నారు. సంబంధిత బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడ అందడం లేదని కలెక్టర్ తెలిపారు. వెబ్ ల్యాండ్ ఆధారం చేసుకుని భూములు ఎవరి పేరుమీద ఉన్నాయో, ఆ భూముల్లో ఎవరున్నారు అన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. భూ సమస్యలను సరిగా పరిష్కరించకపోవడం వలన పిజిఆర్ఎస్‌లో అనేక దరఖాస్తులు వస్తున్నాయని, ఈ అంశంపై సిసిఎల్ఏ కూడా సీరియస్‌గా ఉందని కలెక్టర్ తెలిపారు. కోర్టు వివాదాలు, పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు మినహా ఇతర భూ వివాదాల పరిష్కారంలో అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిబంధనల ప్రకారం నిబద్ధతతో పనులు చేయాలని ఆయన ఆదేశించారు.వీఆర్వోలు తమ పనితీరును మెరుగు పరుచుకుని క్షేత్రస్థాయిలో అర్జీదారులను కలిసి పూర్తిస్థాయి విచారణ చేపట్టి సమస్యల పరిష్కారానికి శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు ఎవరి పని వాళ్లు చేసుకుంటూ సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలన్నారు. రస్తా వివాదాలపై కూడా అనేక అర్జీలు వస్తున్నందున గ్రామ సర్వేయర్లు జాగ్రత్తగా వ్యవహరించి పారదర్శక చర్యలు తీసుకోవాలని.

కలెక్టర్ ఆదేశించారు. ఇకపై రెవెన్యూ అంశాలపై ఆడిట్ నిర్వహిస్తామని, లోపాలు బయటపడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. వాగులు, వంకలు, ఇతర ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటిని పరిరక్షించడం రెవెన్యూ అధికారుల బాధ్యత అని ఆయన ఆదేశించారు .అనంతరం ఎగ్జిక్యూటివ్ మెజిస్టీరియల్ పవర్స్, భూమి రికార్డుల శుద్ధి మరియు భూ అక్రమణల నివారణ, ప్రజలతో వ్యవహరించే విధానంపై పాత భూ వివాదాల పరిష్కారం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి, రికార్డుల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవడం, సమస్యలను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించడంపై దృష్టి సారించే అంశాలపై శిక్షణ నిచ్చారు.

### శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో

# ర్యాగింగ్, మత్తుపదార్థాల నిర్మూలనపై అవగాహన

**- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఏఎస్‌పి ఎం.వెంకటాద్రి**






**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 20:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో,ఎన్.ఎస్.ఎస్ విభాగపు ఆధ్వర్యం లో బుధవారం నాడు ర్యాగింగ్, మత్తుపదార్థాల వినియో గానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎం. వెంకటాద్రి హాజ రయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని, ర్యాగింగ్ రహిత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరి ంచాలని సూచించారు. ర్యాగింగ్ కార్యక్రమాలకు పాల్పడితే పోలీసు శాఖ కేసులు నమోదు చేసి తద్వారా యువత విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలకు శాశ్వతంగా దూరమవుతారని తెలియజేశారు. జూనియర్ మరియు సీనియర్ విద్యార్థులు కళాశాలలో సోదరుభావంతో, క్రమశిక్షణతో చదువుపై శ్రద్ధ కనబరిచి సమాజంలో గుర్తింపును సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, గంజా, కొకైన్, హెరాయిన్, గుట్కా ,పొగాకు ,ఆల్కాహాల్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురికావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం, వంటి దుష్ప్ర భావాలకు గురి అవుతారని వివరించారు.మత్తు పదార్థాలకు బానిసైన వారి కేంద్ర నాడీ మండల వ్యవస్థ అదుపుతప్పి అనారోగ్యానికి గురై ఆర్థికంగా, మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురై క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు బలవుతారని వివరించారు .కావున యువత మత్తు పదా ర్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ర్యాగింగ్ 1997 ఆక్ట్ ప్రకారం నేరం రుజువైతే ఆరు నెలల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు ఐదు వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వివరించారు. కళాశాల ఆవరణలో ర్యాగింగ్ మరియు మత్తు పదార్థాల వినియోగం వలన జరిగే అనర్థాలను విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కోసం దృశ్య రూపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ విష సంస్కృతిని ప్రతి విద్యార్థి బహిష్కరించి క్రమశిక్షణతో విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని అభిప్రాయపడ్డారు. మత్తుపదార్థాల వినియోగం వలన రోడ్డు ప్రమాదాలు, క్షణికావేశంలో తీసుకునే ప్రమాదకర నిర్ణయాలు వంటి వాటి వలన యువత భవిష్యత్ ప్రమాదకరంగా మారుతుందని వివరించారు. మాట్లాడుతూ మత్తుతో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్ సేవించడం వలన నేరాలకు పాల్పడడం, స్నేహితులు, బాంధవ్యాలను మరిచి కుంగిపోయి ఆత్మహత్యలకు దారితీస్తుందని వివరించారు. మత్తుపదార్థాల వినియోగ రహిత సమా జానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వీటి వలన కలిగే దుష్ప్ర భావాలను ప్రజలలోనికి తీసుకెళ్లి చైతన్యం కలి గించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో ర్యాగింగ్,మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర, ర్యాగింగ్ మరియు డ్రగ్ అబ్యూస్ కమిటీ కన్వీనర్ కె. మురళి ఎన్ ఎస్ ఎస్ విభా గాధిపతి కే రెడ్డయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యా పకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సన్నాహాలు

**- జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ**



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, ఆగస్టు 20:** ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల (ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలిం చేందుకు స్థానిక జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) బుధవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంద ర్శించారు. అనంతరం డి.టి.సి, పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్ లు, కిచెన్, జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే, డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం, శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్ మరియు ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే గ్రౌండ్ పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్, డ్రిల్ ఏరియా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచి ంచారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మౌలిక వసతుల ఏర్పాటుకి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ వెంట డి.టి.సి డి.ఎస్.పి డి.టి.సి సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలక ంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, తదితరులు ఉన్నారు.



# చిగిలి గ్రామంలో విషాదం.....

**- నీటి కుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మృతి**
**- వారంతా ఐదవ తరగతి చెందిన విద్యార్థులే**



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం, ఆగస్టు 20:** ఈత కోసం వెళ్లిన విద్యార్థులు ప్రమాద వశాత్తు నీటిలో మునిగిపోయారు. చిగలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు స్కూల్ ముగిసిన అనంతరం.. గ్రామ శివారులోని నీటి కుంటలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంటలో భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో కుంటలో ఈతకు దిగిన విద్యార్థుల్లో ఆరుగురు చెరువులో మృత్యువాత పడ్డారు. మరో విద్యార్థి గ్రామస్థులకు ప్రమాదం గురించి సమాచారం ఇచ్చాడు. ఆరుగురు చిన్నారులు మృతి చెందడంతో చిగలిలో విషాదం నెలకొంది.

# పామిడి పట్టణ ప్రభుత్వ ఖాజీగా “మౌలానా అల్హాజ్ ఫజ్లూర్ రెహ్మాన్ సాహెబ్



**పామిడి– సూర్య వాస్తవం, ఆగస్టు 20:** పామిడి పట్టణ ప్రభుత్వ ఖాజీ మౌలానా అల్హాజ్ ఫజ్లూర్ రెహమాన్ సాహెబ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరామ్ కి పామిడి, గుత్తి ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్‌కి, అనంతపురం జిల్లా కలెక్టర్ కి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారులకు పామిడి మత పెద్దలు, ముస్లిం సోదరులకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియచేశారు.పామిడి పట్టణం లో ఉన్నటువంటి ముస్లిం మత పెద్దలకు ముస్లిం సోదరులందరికీ, ముస్లిం మతానికి అనుగునంగా నడుచుకుంటు సేవ చేస్తానని ఆయన తెలియజేశారు.

# యూరియా పంపిణీని పరిశీలించిన అధికారులు



**కనేకల్ – సూర్య వాస్తవం ఆగస్టు 20 :** మండలంలోని బ్రహ్మసముద్రం, బెనకల్లు గ్రామాలలో లోని రైతు సేవ కేంద్రా లలో యూరియా పంపిణీ కార్యక్రమాలను కనేకల్ మండల తహశీల్దారు బ్రహ్మయ్య, మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబు పరిశీలించడం జరిగినది. రైతు సేవాకేంద్రానికి వచ్చిన యూరియా నిలువలను మరియు పంపిణీ చేస్తున్నటువంటి విధానాన్ని గురించి రైతు సేవా కేంద్రం సిబ్బందితో చర్చించారు. రైతులందరికీ యూరియాను సక్రమంగా పంపిణీ చేయాలని సిబ్బందిని అధికారులు ఆదేశించడం జరిగినది.అలాగే రైతులందరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు యూరియా అవసరమైన ప్రతి రైతుకుఅందేలా చూస్తామని మండల వ్యవసాయ అధికారి మరియు తాసిల్దార్ రైతులకు తెలిపారు.

# సాంబశివరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య నాయకులు



**పత్తికొండ టౌన్– సూర్యవాసం, ఆగస్టు 20:** కర్నూలు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి జన్మదినం సందర్భంగా మద్దికూడా టిడిపి కార్యాలయంలో ఆయనను కలిసి శాలువా కప్పి పూలదండలతో సత్కరించారు ఆర్యవైశ్య నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి సేవల గురించి కొనియాడారు .పత్తికొండ పెద్దాయనగా స్థానిక సమస్యల పట్ల అందరి ప్రజల యొక్క అవసరాలు తీర్చడంలో ముందుండి టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయడంలో ఈయన కృషి చాలా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెక్క గోపాలకృష్ణ, పోతుగంటి రామయ్య, అడ్వకేట్ సత్యనారాయణ, సుమంత్ అయ్యా, శేఖరయ్య, మహేష్ గుప్తా, రాఘవేంద్ర, అరవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆవులు పైరు మేశాయని కొట్టుకున్న దాయాదులు



**మదనపల్లె –సూర్య వాస్తవం, ఆగస్టు 20:** ఆవులు వరి పైరు మేసాయని దాయాదులు ఒకరి నొకరు కర్రలతో కొట్టు కున్నారు.ఈ ఘటనలో ఇద్దరు మహిళలతో పాటు ఒక యువతి గాయపడింది. బుధవారం జరిగిన గొడవ పై మదనపల్లె తాలూక పోలీసుల కథనం.. మండలంలోని పెంచుపాడు గ్రామం, బొంగువారిపల్లికి చెందిన పాపులమ్మ సాగు చేసిన వరి పైరను ఆవులు మేసాయని దూషించింది. దీంతో ఆగ్రహించిన దాయాది మునెప్ప వర్గీయులు కర్రలతో విజయలక్ష్మి, పాపులమ్మపై దాడిచేశారు. ఎదురు దాడిలో మునెప్ప వర్గంలోని నందినికి కూడా గాయాలయ్యాయి. బాధితులను మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. కాగా ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు మదనపల్లి తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ , వైస్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారోత్సవం



**పామిడి -సూర్య వాస్తవం, ఆగస్టు 20:** గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, వైస్ చైర్మన్ కొట్టం మాలిక్ బాషా, పామిడి, గుత్తి డైరెక్టర్ల ప్రమాణ స్వీకారంలో గుత్తి మార్కెట్ యార్డ్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథులుగా గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యే సోదరులు, యువనేత పామిడి, గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరవడం జరిగింది. ఈసందర్భంగా మొదటగా గుంతకల్లు రోడ్డు నుండి ట్రాక్టర్ లో గుమ్మనూరు జయరాం ని ఘనంగా స్వాగతం పలకడం జరిగింది, గాంధీ సర్కిల్ లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం భారీ గజ మాల తో ఆపిల్ గజ మాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది, అక్కడి నుండి వేలాది మంది కూటమి నాయకులు, కార్యకర్తల మధ్యన గుత్తి మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీతో వెళ్లి మార్కెట్ యార్డ్ లో చైర్మన్ గా జక్కల చెరువు ప్రతాప్ వైస్ చైర్మన్ గా కొట్టం మాలిక్ బాషా, డైరెక్టర్‌లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అందులో భాగంగానే యువకుడు అయిన జక్కల చెరువు ప్రతాప్ కి అవకాశం కల్పించామని తెలిపారు రాబోయే స్థానిక సంస్థల్లో కూడా కచ్చితంగా పార్టీ కోసం కష్టపడిన వారికి అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు తెలిపారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు, వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే దోమలు నివారణ




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, ఆగస్టు 20:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే దోమలను నివారించవచ్చని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య పేర్కొన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా లక్కిరెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి ఇంటికి వెళ్లి దోమ తెరలు వాడాలని ప్రజలకు సూచించాలన్నారు. ఈ దోమల వల్ల మలేరియా డెంగీ చికెన్ గున్యా,బోదకాలు వంటి వ్యాధులు ప్రభులే అవకాశవాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ దోమతెరలు ఉపయోగించాలన్నారు. కీటక జనతా వ్యాధుల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వారం ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా చేయాలన్నారు. ఇంటి పరిసరాలలో నిలువున్న నీరును తొలగించి అందులో బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ దేవదానం, సూపర్వైజర్ మనీ,హెల్త్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు

## చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయుడు దత్తత తీసుకొని తీర్చిదిద్దాలి

**లక్కిరెడ్డిపల్లి-సూర్య వాస్తవం, ఆగస్టు 20:** చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రతి ఉపాధ్యాయుడు దత్తకు తీసుకొని వారినీ తీర్చిదిద్దాలని అసిస్టెంట్ అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ పివిఎన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి లోని ఏపీ మోడల్ స్కూల్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది, ఇంటర్మీడియట్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రభుత్వ అందించిన విద్యాశక్తి మెటీరియల్ అందరికీ అందించారా లేదా అని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వం అందించిన హ్యాండ్స్ బుక్స్ ను ఫాలోఫ్ అయ్యి విద్యార్థులకు బోధించాలన్నారు. ప్రతి విద్యార్థికి అన్ని సబ్జెక్టులు చదివేది వ్రాయించేది నేర్పించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే ఎన్ఎంఎం పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించి అందరూ మెరిట్ స్కాలర్షిప్ సాధించాలన్నారు. పిల్లల హాజరు శాతము తగ్గకుండా చూడాలన్నారు. విద్యార్థి 100 శాతం హాజరు ఉండాలని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం భోజనాన్ని పరిశీలించారు. అనంతరం హాస్టల్ వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహలోని పిల్లల వివిధ విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ ఎం ఓ షమీ ప్రిన్సిపాల్ రమేష్ ఉల్లా ప్రిన్సిపాల్ వి రమేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు .



# పుట్టపర్తి టూ కదిరి

- యథేచ్ఛగా గంజాయి అక్రమ రవాణా
- పల్లెలకు పాకిన గంజాయి సంస్కృతి
- గంజాయి తరలిస్తూ పట్టుబడిన ముఠా
- గంజాయి తరలింపులో కదిరిలోని ప్రముఖ హోటల్ నిర్వాహకుడి ప్రమేయం



**శ్రీ సత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం:** గంజాయి వాడకం పెద్ద పెద్ద పట్టణ ప్రాంతాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు పాకింది. గంజాయి అనే పేరును గతంలో దాదాపుగా రాయలసీమ ప్రాంతంలో కూడా వినిపించేది కాదు. యువత పెడదోవ పట్టకుండా కూటమి ప్రభుత్వం మాదకద్రవ్యాలపై కఠినంగా వ్యవహరిస్తున్నామని చెబుతున్నప్పటికీ గంజాయి మాత్రం ఎక్కడ చూసినా అంగట్లో సరుకుల్లాగా యువతకు అందుబాటులో ఉంటుంది గంజాయి వ్యాపారంలో తక్కువ కాలంలోనే ఎక్కువ మొత్తంలో లాభాలు చూసిన వ్యక్తులు డబ్బు రుచి చూడడంతో అక్రమ మార్గంలో గంజాయిని విచ్చలవిడిగా బహిరంగంగా రవాణా చేస్తూ యువత జీవితాలతో చెలగాట మాడుతున్నారు. గంజాయి వాడకాన్ని కాలేజీలతో పాటు పాఠశాలల స్థాయి వరకు వెళ్లడంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వాదనలు కూడా వినిపిస్తున్నాయి గంజాయి వ్యాపారం గతంలో కేవలం పెద్ద పెద్ద సిటీలలో మాత్రమే ఉండేది. ప్రస్తుతం చిన్నచిన్న గ్రామాలకు కూడా ఈ జాడ్యం అంటుకోవడంతో యువత గంజాయికి అలవాటు పడి వారు ఆరోగ్యాలను గుల్ల చేసుకు ంటున్నారు. గంజాయి మత్తులో యువత గ్రామాలలోని మహిళలు ఆడబిడ్డల పట్ల వ్యవహరిస్తున్న తీరుతో మహిళలు అమ్మాయిలు విసుగు చెందుతున్నారు. ఏకంగా గ్రామాల్లోని ఇళ్ల మధ్యలో గంజాయి వ్యాపారం జరుగుతుండడంతో పోలీసులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు మహిళల నుంచి పెద్ద ఎత్తున ఉదయిస్తున్నాయి. గంజాయి తరలిస్తూ పట్టుబడిన యువత గంజాయిని అక్రమంగా తరలిస్తూ కొందరు యువకులు కదిరి మండలం కొండమ నయనిపాలెం గ్రామం వద్ద పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. సుమారు ఆరు, ఏడు మంది ముఠా సభ్యులు ఒక వాహనంలో గంజాయిని తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. వీరి నుంచి సుమారు 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు అయితే గంజాయిని తరలి ంచడానికి ఉపయోగించిన వాహనాన్ని పోలీసులు తప్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి పోలీసులకు దొరికిన యువతను కదిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో ఉంచి రహస్యంగా విచారిస్తున్నారు గంజాయి తరలించడానికి ఉపయోగించిన వాహనాన్ని పోలీసులు డబ్బులు తీసుకొని వదిలేసారనే విమర్శలు కూడా లేకపోలేదు. గంజాయి తరలింపు వెనుక కదిరిలోని ప్రముఖ హెూటల్ నిర్వాహకుడి హస్తం గంజాయిని తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన ముఠా సభ్యుల వెనక కదిరి పట్టణంలోని ప్రముఖ హెూటల్ నిర్వాహకుడి హస్తం ఉందని పట్టణంలో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే గత కొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా గంజాయిని పట్టణంలోకి తరలిస్తూ కదిరి నుంచి బెంగళూరు కూడా కదిరి నుంచి సరఫరా చేస్తుండే వారని తెలుస్తోంది. గంజాయి తరలింపునకు జాతీయ పార్టీకి చెందిన పెద్దల అండదండలు కూడా ఈ హెూటల్ నిర్వాహకుడికి ఉన్నట్లు పట్టణంలో చర్చ జరుగుతోంది.



గుట్టు చప్పుడు కాకుండా విచారణ గంజాయిని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన యువతను కదిరి అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో సీఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు విచారణ చేస్తున్నారు అయితే గంజాయి తరలిస్తూ పట్టుబడిన యువకుల వివరాలను మాత్రం బయటకు ఏమాత్రం పక్కనేయకుండా రహస్యంగా విచారణ చేస్తున్నారు. యువకులు ఏ ప్రాంతానికి చెందినవారు..? ఎవరి ప్రమేయంతో గంజాయినితరలిస్తున్నారు...?వీరి వెనుక ఎవరున్నారు..? ఇంకా ఎంత గంజాయిని దాచారు అనే కోణంలో పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు. లిపొంతన లేని పోలీసుల సమాధానాలు గంజాయిని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన యువ కులకు సంబంధించిన వివరాలు చెప్పాలని విలేకరులు పోలీసులను పోలీసులను సంప్రదించారు అయితే జరిగిన సంఘటనకు పోలీసులు చెప్పిన సమా ధానాలకు పొంతన కుదరలేదు. ఒక వాహనంలో గంజా యిని తరలిస్తూ పట్టుబడ్డారని బహిరంగంగా ప్రజలు చెబుతున్నప్పటికీ పోలీసులు మాత్రం కొండమనాయుని పాలెం గ్రామంలోని ఇళ్ల మధ్యలో గంజాయిని అక్రమంగా నిల్వ ఉంచడంతో విశ్వసనీయ వర్గాల సమాచారంతో యువకులను పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారి స్తున్నామని చెబుతున్నారు. గంజాయి తరలించే వారిని ఉపేక్షించం. డిఎస్పీ శివనారాయణ స్వామి గంజాయిని అక్రమంగా తరలించేవారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని కదిరి డిఎస్పి శివ నారాయణస్వామి చెప్పారు. కదిరి ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి వాడకం, పేకాట ఆడటం ఇతర అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రధానంగా సిబ్బంది కొరత ఉందని ఉన్న సిబ్బందితోనే కదిరి ప్రాంతంలో నేరాలను నియంత్రిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ప్రజలకు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# చినుకు పడితే చెరువే

- భారీ వర్షం పడితే నరకం
- కాలువల్లో మురుగు ప్రవహించక దుర్గంధం
- పారిశుద్ధ్యం లోపంతో ప్రబలుతున్న అంటువ్యాధులు..?
- అధికారులు జర పట్టించుకోండి...!



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 20:** పత్తికొండ పట్టణంలోని స్థానిక కర్నూల్ రోడ్డులో ఉన్న బిలాల్ మసీద్ దగ్గర చినుకు పడిందంటే చిత్తడిగా మారుతోంది. నిత్యం ప్రయాణికులు, బస్సులతో కళకళలాడే ఈ రోడ్డు ప్రతి వానకాలంలో వరద ముప్పు ఎదురవుతున్నది. భారీ వర్షం కురిస్తే బిలాల్ మసీద్ ఆవరణ మొత్తం వర్షపు నీరు చేరి చిన్నపాటి చెరువును తలపిస్తున్నది. కొన్నేండ్లుగా ఈ సమస్య వేధిస్తున్నప్పటికీ ఆర్టీసీ అధికారులు పట్టించుకోక పోవడం లేదు. కురిసింది మోస్తరు వానే.. రోడ్లన్నీ రొచ్చురొచ్చుగా తయారయ్యాయి. కాలువల్లో మురుగునీరు ప్రవహించక వీధులన్నీ కంపు కొడుతున్నాయి. పత్తికొండ ప్రజలు అడుగుతీసి అడుగు వేయాలంటే ఎక్కడ జారిపడతామోనని భయపడి పోతున్నారు. పారిశుధ్యం అధ్వానంగా మారడంతో అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పారిశుధ్యం పడకేసింది. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగునీరు ఎక్కడికక్కడే చేరుతోంది. కాల్వలు పూడి మురుగు నీరు ప్రవహించే వీలు లేక నడిరోడ్లపై, గృహాల ముందు, గృహాల్లోకి నిల్వ చేరి దుర్గంధం వెదజల్లుతోంది. అంతేగాక దోమల ఆవాసులుగా మారడంతో విషజ్వరాలు, అంటువ్యాధులు సోకుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన .... ఇలా**

పత్తికొండ లో స్థానిక గ్రామ పంచాయితీ ఆఫీస్ పక్కనే చిన్నపాటి వర్షానికి కాలువ నుండి అపారిశుద్ధ్యం నెల కొంది. దీంతో, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పందులకు నిలయంగా మారి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. దోమలు వ్యాప్తి చెందడంతో ఆ చుట్టు పక్కలనున్న నివాస గృహాల వారు ఇబ్బందులు పడు తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురూస్తున్న తరుణంలో దుర్వాసనతో పాటు దోమలు మరింత వద్ధి చెందే అవకాశం ఉందని దానివల్ల వ్యాధులు మరింత ప్రభలే అవకాశముంటుందని అక్కడి వారు భయ పడుతున్నారు.



# మామిడిలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించడంతో మంచి ఫలితాలు

- ఉద్యాన శాఖ శాస్త్ర వేత్త మానస

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, ఆగస్టు 20 :** మామిడిలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించడంతో మంచి ఫలితాలు సాధించవచ్చునని ఉద్యాన శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ మానస పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దప్పే పల్లి, కోనంపేట, మద్దిరేవుల గ్రామాలలోని మామిడి రైతులకు ఉద్యాన శాఖ అధికారిని మామిడి రైతులకు, రైతు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ శాస్త్రవేత్త డా. ఎస్. మానస మాట్లాడుతూ కొమ్మ కత్తిరింపుల ఆవశ్యకత, కత్తిరింపులు చేసే విధా నాలను, కలుపు యాజమాన్యం గురించి వివరించారు. రైతులు తప్పనిసరిగా సమగ్ర పోషక యాజ మాన్య పద్ధతులు పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన మొక్కలతో పాటు నాణ్యమైన అధిక దిగుబడులను సాధించవచ్చునని తెలిపారు. ఈ సమయంలో అధికంగా వచ్చే ఆకు జల్లెడ గూడు పురుగు, కాండం తొలుచు పురుగుల నియంత్రణ చర్యలు విశదీకరిస్తూ సూక్ష్మపోషక యాజమాన్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. రైతు పొలంలో ఆర్క



బోరర్ కంట్రోల్ అనే మందు కాండం తొలిచే పురుగు నివారణకు వాడే విధానాన్ని చూపించి వివరించారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారి సింధూరి మాట్లాడుతూ రైతులు సమగ్రమైన యాజమాన్య పద్ధతులు వాడటం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు అని తద్వారా మంచి దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందవచ్చని రైతులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కేశవయ్య, చంద్రమ్మ , ఉద్యాన సిబ్బంది,మామిడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు
# అనుమతులు తప్పనిసరి
### - డీఎస్పీ మహేంద్ర



**మదనపల్లె – సూర్యా వాస్తవం, ఆగస్టు 20 :** ఈ నెల 27వ తేదీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర స్పష్టం చేశారు. బుధవారం మదనపల్లి సబ్ డివిజనల్ అధికారి కార్యాలయం నందు వన్ టౌన్ సీఐ పి.మహమ్మద్ రఫీ,టూ టౌన్ సీఐ రాజారెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ హిందువులకు పరమ పవిత్రమైన పర్వదినం వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పోలీసు నిబంధనలకు లోబడే వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.పట్టణంలో పలు వీధుల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీ అని,అందుకు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు ఆయా స్టేషన్ల పరిధిలో అనుమతులను తప్పనిసరిగా తీసుకోవా లన్నారు. అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని,లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి శబ్ద కాలుష్యం చేయరాదన్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వినాయక మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరిం చాలని సూచించారు.

## సెప్టెంబర్ 2న
# అనంతకు జూ.ఎన్టీఆర్..?
### - రచ్చకెక్కిన జూ.ఎన్టీఆర్ ఇష్యూ - అప్పుడే టెన్షన్.. టెన్షన్.



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, ఆగస్టు 20:** జూనియర్ ఎన్టీఆర్ సెప్టెంబర్ 2న అనంతపురం వస్తున్నారని ప్రకటించడంతో వివాదం చెలరేగింది. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వాయిస్ అంటూ విడుదలైన ఆడియోపై అభిమానులు నిరసన వ్యక్తం చేస్తున్నారు..అనంతపురం జిల్లాలో ఊహించని సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.రెండు రోజులుగా సోషల్ మీడియాలో అనంతపురం గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.ఈ వివాదానికి ప్రధాన కారణం, జూనియర్ ఎన్టీఆర్ సెప్టెంబర్ 2న అనంతపురం వస్తున్నారని అభిమాన సంఘం నాయకులు ప్రకటించారు.ఆ రోజు హరికృష్ణ పుట్టినరోజు కావడంతో, అనంతపురంలో ఆయన జన్మదిన వేడుకలు జరపాలని నిర్ణయించారు.అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వాయిస్ అంటూ, జూనియర్ ఎన్టీఆర్‌ను దూషిస్తూ విడుదలైన ఒక ఆడియో ఇప్పుడు ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో ఈ ఆడియోపై తీవ్ర చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు ఎవరూ ఈ ఆడియోపై స్పందించకపోవడం పట్ల సమావేశంలో అసంతృప్తి వ్యక్తమైంది.

# "మూగజీవాల ప్రాణాలపై నిర్లక్ష్యం

- రైతుల కంటతడి"- పెళ్లకూరు మండలంలో పశువైద్య కేంద్రాల దుస్థితి"
- డాక్టర్లు, సిబ్బంది లేక రైతుల వేదన
- వేలాది పశువుల ప్రాణాలు ప్రమాదంలో




**పెళ్లకూరు– సూర్య వాస్తవం, ఆగస్టు 20 :** పెళ్లకూరు మండలంలో పశువైద్య సిబ్బంది లేకపోవడంతో మూగజీవాల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఎన్నికల సమయంలో రైతులకు హామీలు ఇస్తున్న పాలకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం సమస్యలపై కనీసం దృష్టి పెట్టడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వైద్యులే లేని కేంద్రాలు**

మండల పరిధిలో చెంబేడు, పునాబాక ప్రధాన పశువైద్య కేంద్రాలు కాగా కొత్తూరు, పాలచ్చూరు, రోసనూరు ఉప కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. కానీ చెంబేడు, పునాబాక కేంద్రాల్లో డాక్టర్లు, వెటర్ని అసిస్టెంట్లు, సిబ్బంది లేకపోవడంతో కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందుతోంది. అత్యవసర పరిస్థితుల్లో సహ సంచాలకుడు వ్యక్తిగతంగా వెళ్లి చికిత్స చేయాల్సి వస్తోంది. చెంబేడు కేంద్రంలో రెండేళ్లుగా శాశ్వత డాక్టర్ లేరు. వచ్చిన వారు కొద్దికాలం మాత్రమే కొనసాగి బదిలీ అవుతున్నారు. ఈ సమస్య అలాగే కొనసాగుతుండటంతో అర్ధమాల, ఆర్లపాడు, చెన్నప్పనాయుడుపేట వంటి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పునాబాక, పాలచ్చూరు లోనూ ఇదే పరిస్థితి.

**లక్షల సంఖ్యలో పశువులు – ఎవరూ చూసుకునే వారు లేరు:** ఆవులు: 6,134, గేదెలు: 1,245, గొర్రెలు: 31,811, మేకలు: 17,525, కోళ్లు: 20,000 మోదుగులపాలెం పరిసర ప్రాంతాలలో 55,000 కోళ్లు. ఇంత పెద్ద సంఖ్యలో పశువులు ఉన్నా, సరైన వైద్య సిబ్బంది లేక పోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడు తున్నారు. వర్షాకాలం రావడంతో పశువుల్లో అంటు వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువ. ఈ సమయంలో శిబిరాలు నిర్వహించి చికిత్స చేయాల్సిన అవసరం ఉంది. కానీ సిబ్బంది లేక మూగజీవాలు కడతేరిపోతున్నాయి.



**ప్రయోజనం అందని పథకాలు**

ప్రభుత్వం అందిస్తున్న పశు సబ్సిడీ పథకాలు కూడా సాధారణ రైతులకు చేరడం లేదు. సమాచారం ఇవ్వడానికి సిబ్బంది లేకపోవడంతో కొద్దిమంది పలుకుబడి ఉన్నవారికే లాభం పరిమితమవుతోంది. "పశు వైద్య సిబ్బందిని వెంటనే నియమిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. మూగజీవాల ప్రాణాలను రక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి" అని పశుపోషకులు అభ్యర్థిస్తున్నారు, గ్రామస్తులు రైతులు కోరుకుంటున్నారు.

# రైతులకు పంటల సంరక్షణపై సూచనలు



**గుత్తి – సూర్య వాస్తవం, ఆగస్టు 20 :** గుత్తి మండలం, కరడికొండ గ్రామ సమీప పంట పొలాలలో వాతావ రణ సాను కూల వ్యవసాయ పథ కంలో భాగంగా వ్యవసాయ పరి శోధన స్థానం,అనంతపురం వారి ఆధ్వర్యంలో వర్షాధారంగా సాగు చేస్తున్న వేరుశనగ, కంది, ఆము దం, సజ్జ పంటను అంత రపంట గా సాగుచేస్తున్న రైతుల పొలాల ను పరిశీలించటం జరిగింది. ఈ క్షే త్ర సందర్శనలో, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాల యం పరిధిలోవున్న వ్యవసాయ పరిశోధనా స్థానం,అనంతపురం నుండి శాస్త్రవేత్తలు డా.కె.లక్ష్మ ణ్,డా.ఐ.భాస్కర్ రావు,డా.ఏం జాహ్నవి పాల్గొన్నారు. వర్షాధా రంగా సాగుచేస్తున్న వేరు శనగ, కంది, ఆముదం, సజ్జ, అవాలు వం టి పంటల సాగులో ఇటీవల కురి సిన వర్షాల నేపథ్యంలో పంటల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్ర త్తలు మరియు మెళు కు వలను సూచించారు.వర్షపు నీటిని సమ ర్థవంతంగా ఉపయోగిం చుకోవ డానికి కంది,ఆముదము పంటల లో వరసల మధ్య గోడ్డు చాళ్ళు ను వేసుకోవాలని,వేరుశనగ పం టలో రసం పీల్చే పురుగుల నియ త్రణ కొరకు థయోమిథాక్సామ్ పురుగు మందును 0.2 జి ఎం చ ప్పున 1 లీటర్ నీటిని కలిపి పిచి కారి చేసుకోవాలి.కుళ్ళు తెగులు నివారణకు హెక్సాకొనజోల్ మం దును 2 ఎంల్ చప్పున ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకోవా లని సూచించారు.

ఆముదంలో కాయ కుళ్లు తెగులు నివారణకు కార్బండెజి మ్ మందును 1జిఎం కు లీటర్ నీటికి కలిపి పిచికారి చే సుకోవాలని సూచించారు.గత రెండు వారాలుగా కురిసిన వర్షా లు పంటల పై ప్రభావన్ని క్షేత్ర స్థా యిలో పర్యటించి తెలుసుకున్నా రు.వ్యవసాయ సాంకేతిక సలహా ల కోసం వ్యవసాయ పరిశోధన స్థానం,అనంతపురం వారిని సం ప్రదించమని సూచించారు.ఈ కా ర్యక్రమంలో వన్నెదొడ్డి క్లస్టర్ లోని వన్నెదొడ్డి, కరిడికొండ,భాచుపల్లి రైతులు, సోమశేఖర్ డేటా రికార్డర్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా జన్మదిన వేడుకలు



**నాయుడుపేట – సూర్య వాస్తవం, ఆగస్టు 20 :** నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ ఉరుకుందమ్మ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కమిషనర్ కు శాలువాలు కప్పి పూలమాలలు వేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ ఉరుకుందమ్మ మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న కమిషనర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా మాజీ ఏఎంసి డైరెక్టర్,టిడిపి నేత నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.బుధవారం నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఫజులుల్లా ను నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు శాలువా కప్పి,సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా నిండు నూరేళ్లు ఆయుర్వేగాలు,సుఖ సంతోషాలతో ఆనందంగా జీవిస్తూ నాయుడుపేట మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు.





**శుభాకాంక్షలు తెలిపిన గూడూరు కిషోర్ కుమార్**

నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.బుధవారం నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఫజులుల్లా ను ఆర్యవైశ్య సంఘం నాయకుల తోపాటు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కమిషనర్ కు శాలువా కప్పి,సన్మానించి,పూల మొక్క అందజేసి, జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.ఆయన నిండు నూరేళ్లు ఆయుర్వేగాలు,సుఖ సంతోషాలతో ఆనందంగా జీవిస్తూ, నాయుడుపేట మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు కమిషనర్ అవిరళ కృషి చేస్తున్నారని కొనియాడారు.అలాగే పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా సిబ్బందిని ప్రోత్సహించి పనిచేస్తున్నారని తెలిపారు.కమిషనర్ తన పదవీకాలంలో నాయుడు పేటలో నూతన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి నాగరాజు,ఉపాధ్యక్షులు కొనిజేటి వెంకటేశ్వర్లు బాబు, అధికార ప్రతినిధి గూడూరు కిరణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు సీతా శ్రీధర్,నీలి శెట్టి వంశీకృష్ణ,సత్రశాల మునిరాజా తదితరులు పాల్గొని కమిషనర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**శుభాకాంక్షలు తెలిపిన నానబాల సుబ్బారావు**



నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా కు శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.బుధవారం నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఫజులుల్లా ను నానబాల సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు శాలువా కప్పి,సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా నిండు నూరేళ్లు ఆయుర్వేగాలు,సుఖ సంతోషాలతో ఆనందంగా జీవిస్తూ నాయుడుపేట మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లాం రవికుమార్,ఆబోతుల బాబు కమిషనర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# కోలీవుడ్ తోపు డైరెక్టర్లు ఇలా తేలిపోయారేంటి?

కోలీవుడ్‌లో ఈ ఏడాది తిరోగమనం స్పష్టంగా కనిపిస్తోంది. అక్కడ తోపులు అని చెప్పుకునే ప్రముఖ దర్శకులంతా పరాజయాలతో డీలా పడిపోయారు. మణిరత్నం, శంకర్, కార్తీక్ సుబ్బరాజ్, మురుగదాస్, లోకేష్ కనగరాజ్ లాంటి టాప్ డైరెక్టర్లు పూర్తిగా తప్పులో కాలేసారు. ఫలితంగా తమిళ చిత్రసీమకు చాలా బ్యాడ్ నేమ్ వచ్చింది. ఈ ఏడాది ఆరంభమే టాలీవుడ్ మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ ఎన్నో హోప్స్ పెట్టుకున్న గేమ్ ఛేంజర్ డిజాస్టర్‌గా మారడానికి కారకుడయ్యాడు స్టార్ డైరెక్టర్ ఎస్. శంకర్. మంచి సందేశం ఉన్న కథల్ని ఎంచుకుని, టెక్నికల్ గా విజువల్ వండర్స్ ని తెరకెక్కించే దర్శకుడిగా పేరున్నా కానీ అతడి మార్క్ గేమ్ ఛేంజర్ లో ఎక్కడా కనిపించలేదని విమర్శలొచ్చాయి. బాక్సాఫీస్ వద్ద అతడి గత ట్రాక్ రికార్డ్ ఘోరంగా ఉన్నా కానీ, చరణ్ లాంటి అగ్ర కథానాయకుడు అవకాశం కల్పించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. నిర్మాత దిల్ రాజు ఈ సినిమాతో తీవ్రమైన క్రిటిసిజం ఎదుర్కొన్నారు. శంకర్ తో పని చేసేప్పుడు అదుపు తప్పకూడని కొన్ని విషయాలపై ముందస్తుగా కండిషన్ పెట్టు కోవడంలో విఫలమయ్యానని కూడా ఆయన అంగీక రించారు. అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మించిన గేమ్ ఛేంజర్ పంపిణీ వర్గాలకు తీవ్ర నష్టాలను మిగిల్చింది. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా మురుగదాస్ తెరకెక్కించిన సికందర్ ఈ ఏడాది ఘోరమైన డిజాస్టర్లలో ఒకటి. సల్మాన్ నటించిన యావరేజ్ సినిమా కూడా 200 కోట్లు సునాయాసంగా వసూలు చేస్తుంది. కానీ సికందర్ దరిదాపుల్లోకి కూడా చేరుకోలేదు. మురుగదాస్ టేకింగ్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఇక సల్మాన్ ఆలస్యంగా రావడం వల్లనే సినిమా అలా అయ్యిందంటూ నెపం హీరోపైకి నెట్టేయడంతో మురుగదాస్ పై సల్మాన్ ఫ్యాన్స్ ఒక రేంజులో ఫైరవుతున్నారు. కంటెంట్ ఎలా ఉన్నా సల్మాన్ స్టార్ పవర్ ని మిస్ యూజ్ చేసాడంటూ మురుగకు అక్షింతలు పడ్డాయి. సోషల్ మీడియాల్లో ఇడ్లీ- సాంబార్ కామెంట్లు మునుపటితో పోలిస్తే ఇప్పుడు రెట్టింపయ్యాయి.- నాగవంశీ రీ ఎంట్రీ.. ఇచ్చిపడేశాడుగా.. సూర్య దశాబ్ద కాలంగా సరైన విజయం కోసం ఎదురు చూస్తున్నాడు. ఇలాంటి సమయంలో కార్తీక్ సుబ్బరాజు లాంటి ప్రతిభావంతుడైన దర్శక రచయితతో కలిసి చేసిన ఆశించిన విజయాన్ని అందించలేదు. చాలా చోట్ల బాగా ఆడిందని ప్రచారం సాగినా కానీ, వాస్తవికంగా బాక్సాఫీస్ వద్ద గణాంకాలు వేరుగా ఉన్నాయని ట్రేడ్ వెల్లడించింది. సూర్య ఎప్పటిలాగే హార్డ్ వర్క్ చేసినా, పరిశ్రమ వర్గాల్లో నెగెటివిటీ అతడిని వెంబడించిందని జ్యోతిక వాపోయారు. కానీ రెట్రోలో ఏదో పెద్ద లోపం పరాజయానికి కారణమైంది. ఈ చిత్రంతో పదేళ్లుగా కొనసాగిన తిరోగమనానికి ముగింపు పలకాల్సి ఉండగా, నిరాశే ఎదురైంది. సూర్య ఆశలన్ని తదుపరి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించిన కరుప్పు పైనే. ప్రచారం పరంగా చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కూడా పెద్దగా సౌండ్ చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

## చిరూ ఫ్యాన్స్ కు
# రెండు భారీ సర్‌ప్రైజులు



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ఈ వయసులో కూడా కుర్ర హీరోలతో పోటీ పడుతూ వరుసపెట్టి సినిమాలను చేస్తున్నారు.

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ఈ వయసులో కూడా కుర్ర హీరోలతో పోటీ పడుతూ వరుసపెట్టి సినిమాలను చేస్తున్నారు. ప్రస్తుతం చిరూ చేతిలో రెండు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. అయితే ప్రతీ ఏడాది చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా తన తర్వాతి మరియు రాబోయే సినిమాల గురించి కొత్త అప్డేట్స్ ను అనౌన్స్ చేసే సాంప్రదాయం గత కొన్నేళ్లుగా కొనసాగుతూ వస్తోంది. చిరంజీవి బర్త్ డే ను పురస్కరించుకుని ఆ రోజున ఆయన ఫ్యాన్స్ కు, మూవీ లవర్స్ కు మరింత గుర్తిండిపోయేలా మేకర్స్ ఏదొక సర్‌ప్రైజ్‌లను ప్లాన్ చేస్తూ ఉంటారు. ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, ఈ ఏడాది చిరంజీవి బర్త్ డే కు ఆయన నటిస్తున్న రెండు సినిమాల నుంచి భారీ అప్డేట్స్ రానున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం చిరూ విశ్వంభరతో పాటూ మెగా157 లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ రెండింటిలో వశిష్ట దర్శకత్వంలో వస్తోన్న విశ్వంభర సినిమా చాలా కాలంగా ప్రొడక్షన్ లోనే ఉంది. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ వీఎఫ్ఎక్స్ వల్ల సినిమా లేటైంది. వీఎఫ్ఎక్స్ విషయంలో తాము కోరుకున్న అవుట్‌పుట్ ను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న విశ్వంభర మేకర్స్ ఈ సినిమా నుంచి ఆడియన్స్ ను థ్రిల్ చేసేలా ఓ అప్డేట్‌ను ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. యువి క్రియేషన్స్ నిర్మిస్తోన్న ఈ భారీ బడ్జెట్ సినిమాలో త్రిష, ఆషికా రంగనాథన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మెగా157 నుంచి టైటిల్ దీంతో పాటూ హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి మొదటిసారి జట్టు కడుతూ చేస్తున్న మెగా157 నుంచి కూడా ఓ సాలిడ్ అప్డేట్ రానుందంటున్నారు. అంతర్గత సమాచారం ప్రకారం, మెగా157 నుంచి చిరంజీవి బర్త్ డే కు వచ్చే అప్డేట్ టైటిల్‌కు సంబంధించిందే అని తెలుస్తోంది. కాకపోతే ఇంకా ఈ విషయంలో ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. ఈ రెండు అప్డేట్స్‌తో ఈ ఏడాది మెగాస్టార్ పుట్టినరోజు మరింత గ్రాండ్ గా మారబోతుందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.



## టి20 వరల్డ్ కప్..
# రోప్ జరిపారు..ఇండియా గెలిచింది..

**- రాయుడి రచ్చ చివరి ఓవర్లో సఫారీ జట్టు విజయానికి 16 పరుగులు అవసరం అయ్యాయి. క్రీజులో విధ్వంసక బ్యాటర్ డేవిడ్ మిల్లర్ ఉన్నాడు**



14 నెలల కిందట జరిగిన టి20 ప్రపంచ కప్ లో టీమ్ ఇండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. అజేయంగా ఫైనల్ కు చేరిన భారత జట్టు చివరి మెట్టుపై దక్షిణాఫ్రికాను బోల్తా కొట్టి ప్రపంచ కప్ అందుకుంది. అయితే, నాడు హోరాహోరీగా సాగిన మ్యాచ్ అంతా ఒక ఎత్తు... హార్దిక్ పాండ్యా వేసిన చివరి ఓవర్ మొదటి బంతికి సూర్యకుమార్ యాదవ్ పట్టి అద్భుతమైన క్యాచ్ మరొక ఎత్తు..! వాస్తవంగా చెప్పాలంటే, ఆ క్యాచ్ తోనే మ్యాచ్ భారత్ వశమైంది. మొదట బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 176 పరుగులు చేయగా, చేజింగ్ లో 19వ ఓవర్ ముగిసే సరికి దక్షిణాఫ్రికా 161/6 తో నిలిచింది. అది ప్రపంచ కప్ క్యాచ్ చివరి ఓవర్లో సఫారీ జట్టు విజయానికి 16 పరుగులు అవసరం అయ్యాయి. క్రీజులో విధ్వంసక బ్యాటర్ డేవిడ్ మిల్లర్ ఉన్నాడు. హార్దిక్ వైడ్ ఫుల్ టాస్ గా వేసిన తొలి బంతిని అతడు వైడ్ లాంగాఫ్ వైపు భారీ షాట్ కొట్టాడు. అయితే, బౌండరీ లైన్ వద్ద సూర్య అద్భుతమైన రీతిలో క్యాచ్ అందుకున్నాడు. మొదట రోప్ వద్ద క్యాచ్ పట్టిన అతడు.. కాలు రోప్ నకు తాకకుండా బంతిని గాల్లోకి విసిరేశాడు. ఆపై రోప్ ఆవలకు వెళ్లి వచ్చి బంతిని అందుకున్నాడు. ఇది ఫెయిర్ క్యాచ్ అని తేలింది. అంపైర్లు కూడా ఔట్ ఇచ్చారు. దీంతో దక్షిణాఫ్రికా స్కోరు 161/7 గా మారింది. చివరి 5 బంతుల్లో 8 పరుగులే రావడంతో టీమ్ ఇండియా 7 పరుగుల తేడాతో గెలిచి ప్రపంచ చాంపియన్ అయింది. టి20 ప్రపంచ కప్ ఫైనల్ ఓవర్లో సూర్య పట్టిన క్యాచ్ పై ఇప్పటికే అనేక విమర్శలు, ఆరోపణలు వచ్చాయి. కానీ, అది లీగల్ క్యాచ్ అని తేలింది. తాజాగా టీమ్ ఇండియా క్రికెటర్, హైదరాబాదీ అంబటి రాయుడు మాత్రం కొత్త పంచాయతీ పెట్టాడు. బ్రేక్ సమయంలో వరల్డ్ ఫీడ్ కామెంటేటర్లు రోప్ ను వెనక్కు నెట్టారని... ఆ తర్వాత దానిని అలాగే వదిలేశారని చెప్పాడు. ఆ కాస్త బౌండరీ రోప్ మార్పే టీమ్ ఇండియాకు పెద్ద వరంగా మారిందంటున్నాడు. అంతా దేవుడి ప్లాన్... టి20 ప్రపంచ కప్ ఫైనల్ ఓవర్ సందర్భంగా అంతా దేవుడి ప్లాన్.. ఆ రోజు దేవుడు మనవైపు ఉన్నాడని రాయుడు అభివర్ణించాడు. అయితే, ఎప్పుడో ముగిసిన అంశానికి సంబంధించి రాయుడు ఇప్పుడు గెలకడం ఏమిటనే ప్రశ్నలు వస్తున్నాయి. టి20 ప్రపంచ కప్ పోయి ఆసియా కప్ కూడా వస్తుండగా నాటి సంచలన క్యాచ్ గురించి ప్రస్తావన ఎందుకనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## వైస్ కెప్టెన్ గిల్...
# ఆసియా కప్ నకు టీమ్ ఇండియా ఇదే...

ఆసియా కప్ లో పాల్గొనే టీమ్ ఇండియాను ఎంపిక చేశారు. 15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో కొన్ని చిన్నపాటి సంచలనాలున్నాయి. కెప్టెన్‌గా 360 డిగ్రీ బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ కే పగ్గాలు అప్పగించారు. అయితే వైస్ కెప్టెన్సీని మాత్రం అక్షర్ పటేల్ నుంచి తొలగించారు. ఇతడికి ముందు వైస్ కెప్టెన్‌గా వ్యహరించిన హార్దిక్ పాండ్యానూ కాదని.. కొత్త వైస్ కెప్టెన్ ను నియమించారు.

**అయ్యర్ కు చోటు లేదు...**

ఆసియా కప్ వచ్చే నెల 9 నుంచి జరగనుంది. ఇందుకోసం ఎంపిక చేసిన జట్టులో మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కు చోటు దక్కలేదు. టి20 ఫార్మాట్ లో జరిగే ఈ టోర్నీకి జితేశ్ శర్మను బ్యాకప్ కీపర్ గా ఎంచుకోవడం తప్ప కొత్త ముఖాలు ఏవీ లేవు. అయితే, మేటి పేసర్ బుమ్రా తిరిగి వచ్చాడు. అతడికి తోడుగా అర్షదీప్, హర్షిత్ రాణాలను తీసుకున్నారు. ఐపీఎల్ టాప్ వికెట్ టేకర్, ఇంగ్లండ్ టూర్ లోనూ పర్యటించిన ప్రసిద్ధ్ క్రిష్ణను, ఇంగ్లండ్ లో టాప్ వికెట్ టేకర్ అయిన హైదరాబాదీ పేసర్ మొహమ్మద్ సిరాజ్ కు చోటు దక్కలేదు. ఐపీఎల్ లో అత్యధిక పరుగులు చేసిన సాయి సుదర్శన్ నూ తీసుకోలేదు.

**గిల్ ఖాయం.. తుది జట్టులో ఎవరు?**

టెస్టు జట్టు కెప్టెన్ శుబ్ మన్ గిల్ ను ఆసియా కప్ టి20 జట్టు వైస్ కెప్టెన్ గా నియమించారు. అక్షర్, హార్దిక్ లను కాదని గిల్ ను వైస్ కెప్టెన్ చేశారు. నిరుడు జింబాబ్వే పర్యటనలో గిల్ టి20 జట్టు కెప్టెన్ కావడం గమనార్హం. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ, హైదరాబాదీ కుర్రాడు తిలక్ వర్మలు బ్యాటింగ్ మూలస్తంభాలుగా ఉండనున్నారు. ఆల్ రౌండర్ శివమ్ దూబె, ఫినిషర్ రింకూ సింగ్ లకు చోటు దక్కింది.

**కూర్పు ఎలా?** వైస్ కెప్టెన్సీ ఇవ్వడం ద్వారా గిల్ ను తుది జట్టులో తప్పక ఆడించాల్సి ఉంటుంది. దీంతో అతడు సంజూ లేదా అభిషేక్ శర్మ తర్వాత వన్ డౌన్ లో ఆడతాడని భావించాలి. ఓపెనర్ గా ఆడిస్తే సంజూను మిడిలార్డర్ కు పంపాల్సి ఉంటుంది. తిలక్, కెప్టెన్ సూర్య, హార్దిక్, దూబెలతో పాటు బుమ్రా, అర్షదీప్, వరుణ్, అక్షర్ లకు తుదిజట్టులో చోటు దక్కొచ్చు. రింకూ, కుల్దీప్, జితేశ్, హర్షిత్ బెంచ్ కే పరిమితం అవుతారని అనుకోవాలి.



# జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం

# అవసరమైన భూమిని గుర్తించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, ఆగస్టు 20 :** జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం 30 ఎకరాల వరకు భూమి కావాల్సి ఉండగా, కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో ఉన్న సర్వే నంబర్ 169/170లో ఉన్న 30.75 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయం కోసం అవసరమైన ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కంబ దూరు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా సందర్శించి ఆర్డీఓ, తహసీల్దార్, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం కంబ దూరు మండలంలోని పాళ్లూరు రెవెన్యూ గ్రామం పరిధిలోని గొల్లపల్లి, చెర్లోపల్లి గ్రామాల మధ్యలో సర్వే నంబర్ 242లో ఉన్న 158 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గురువారం మరోసారి భూమిని పరిశీలించాలని ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని ఎకరాల భూమి అందుబాటులో ఉంది, తదితర వివరాలను మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ భూగర్భజలాలు ఎంతలోతులో పడుతుంది, ఇతర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, డిఐ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ బాలకిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద వెంకటరమణమృతికి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నివాళులు



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, ఆగస్టు 20 :** మండలంలోని మద్దిరేవుల గ్రామం సోమలవాండ్లపల్లె కి చెందిన పెద్ద వెంకటరమణ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ రెడ్డిలు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి పెద్ద వెంకటరమణ భౌతికకాయానికి పూల మాల లు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరా మర్శి ంచారు. వీరితోపాటు వెంకటరామిరెడ్డి, చిన్న వెంకటరమణ సుబ్బయ్య, అంజి, నాగేంద్ర తది తరులు ఉన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలీ



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 20:** ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా స్థానిక పత్తికొండ గ్రామ పంచాయతీ నుండి నాలుగు స్తంభాల వరకు ర్యాలీ తీసి తదనంతరం డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు మాట్లాడుతూ, ప్రపంచ దోమల దినోత్సవం ప్రతిజ్ఞను చేయించడం జరిగినది ఇందులో లొకేటెడ్ పి ఎస్ సి పత్తికొండ సందించిన ఆశలు సూపర్వైజర్లు, పంచాయితీ సిబ్బంది తో పట్టణంలో ‘బారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది దోమలు పుట్టరాదు దోమ కుట్టరాదు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి దోమతెరలు వాడండి డ్రైడేను ఫ్రైడే పాటించండి అనే నినా దాలతో ర్యాలీ నిర్వహించారు. ఇందులో డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు, మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు సాయి బాబా, ప్రకాష్, గంగ రత్నమ్మ ,వరలక్ష్మి, రమేష్, ఏఎన్ఎం లు ఎం ఎల్ పిహెచ్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ నిసార్ మృతికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, ఆగస్టు 20 :** రాయచోటి పట్టణం కొత్తపల్లిలో కౌన్సిలర్ రియాజ్ సోదరుడు సయ్యద్ నిసార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పురుగుమందు తాగి భవన నిర్మాణ కార్మికుడు ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె -సూర్య వాస్తవం, ఆగస్టు 20 :** కుటుంబ సమస్యలతో భవన కార్మికుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం మదనపల్లెలో జరిగింది. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు.. స్థానిక చీకిలగుట్ట, గౌతిమీనగర్లో ఉంటున్న భవన కార్మికుడు ఆనంద్ (28) కుటుంబ సమస్యలతో మనస్థాపానికి గురైయ్యాడు. పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, తల్లి దండ్రులు గమనించి ఆనంద్ ను వెంటనే స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రౌడీ షీటర్ల ఇళ్లపై పోలీసుల దాడులు





**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 20:** పత్తికొండలో రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పత్తికొండ పట్టణంలోనీ రౌడీ షీటర్లు, అనుమానితులు, మట్కాబీటర్లు వారి ఇళ్లపై కాటన్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా సోదాలు నిర్వహించారు. అలాగే వాహనాలు తనిఖీలో 11 మోటార్ సైకిళ్ళు ఒక ఆటో సరైన పత్రాలు లేని కారణంగా పట్టుకున్నారు. ప్రతిరోజు అసాంఘిక కార్యక్రమాలపై పాల్పడే వారిపై నిఘా ఉంటుందని సిఐ తెలిపారు . ఈ కార్డెన్ సర్చ్ ఆపరేషన్ లో పత్తికొండ రూరల్ సీఐ , దేవనకొండ సిఐ ,ఆస్పరి సిఐ మరియు నేను, 8 మంది ఎస్ఐలు , 50 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు రక్షణకు పంట బీమా నమోదు తప్పనిసరి

### - డాక్టర్ ఎం. నాగార్జునసాగర్





**పెళ్లకూరు- సూర్యా వాస్తవం, ఆగస్టు 20:** నెల్లబల్లి గ్రామంలో బుధవారం నాడు ‘పొలం పిలుస్తుంది రా’ కార్యక్రమాన్ని నాయుడుపేట సహాయ వ్యవసాయ సంచాల కులు డాక్టర్ ఎం. నాగార్జునసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగార్జునసాగర్ మాట్లాడుతూ “ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమా నమోదు చేసుకోవాలి. పంటలు వేసిన రైతులు ఎవరైనా ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయినపుడు బీమా ఉంటేనే ఆర్థిక రక్షణ పొందగలరు. పంటలు పాడవడం, వర్షాభావం, వడగళ్ల వాన, తుఫానులు, వరదల వంటి అనుకోని పరిస్థితులలో రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించడానికి పంట బీమా గొప్ప సహాయం చేస్తుంది. అంతేకాకుండా ప్రభుత్వం అందించే సబ్సిడీ పరికరాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు కూడా ఈ పథకం ద్వారా రైతులకు చేరుతాయి” అని వివరించారు. “ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు తప్పనిసరిగా పీ.ఎం.డీఎస్ కిట్స్ ఉపయోగించాలి. ప్రతి ఎకరానికి 10 కేజీల చొప్పున పొలాల్లో చల్లుకుంటే భూసారం పెరుగుతుంది. నేల సారాన్ని పెంచే ఈ కిట్స్ వల్ల రైతులు అదనపు ఎరువులు, రసాయనాలు వాడకుండానే మంచి దిగుబడులు సాధించగలరు” అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయభారతి, విహెచ్ఏఎం పెంచలమ్మ, స్థానిక రైతులు, గ్రామ పెద్దలు పాల్గొని పంట బీమా, ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పొందారు.

## టూ టౌన్ సీఐగా సుబ్బారావు



**కడప - సూర్య వాస్తవం, ఆగస్టు 20:** కడప రెండవ పట్టణంలో సీఐగా గంటా సుబ్బారావు బుధవారం నాడు బాధితులు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న నాగార్జునను అధికారులు బదిలీ చేశారు. గతంలో కడప కమాండ్ కంట్రోల్, ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ తో పాటు పలు ప్రాంతాల్లో సీఐగా పని చేసిన సుబ్బారావు. స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు సీఐ సుబ్బారావు.

## సెప్టెంబరు 11, 12వ తేదీలలో కళా ఉత్సవ్ - 2025 పోటీలు

-కళారూపాలలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం

- ఈ పోటీలకు 9,10,11,12 తరగతుల విద్యార్థులు అర్హులు

- డీఈవో సుబ్రహ్మణ్యం వెల్లడి.



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 20:** ఉమ్మడి వైయస్ఆర్ కడప జిల్లా స్థాయి కళా ఉత్సవ్ - 2025 పోటీలు సెప్టెంబర్ 11, 12 తేదీలలో రాయచోటి డైట్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం ఉదయం డైట్లో కళా ఉత్సవ్ - 2025 పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -“గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, నాటకం, దృశ్యకళలు, సాంప్రదాయ కథ చెప్పడం వంటి విభాగాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, కళారూపాలను ప్రోత్స హించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం” అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని ఆయన వివరించారు. ఈ పోటీలను వ్యక్తిగత మరియు బృందవిభాగాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగు తుందన్నారు. ఈ పోటీలకు సంబంధించిన ఇతర వివరాల కోసం జిల్లా నోడల్ అధికారి మడితాటి నరసింహారెడ్డి 9440246825ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు తిరుపతి శ్రీనివాస్, శివ భాస్కర్, వెంకట సుబ్బారెడ్డి, గిరిబాబు యాదవ్, కేదార్నాథ్, శివప్రసాద్, కలీముల్లా, మోహన్ నాయక్, ఛాత్రో పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ షరీఫ్ మృతి

### - నివాళి అర్పించిన ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం, ఆగస్టు 20 :** ప్రమాదవశాత్తు ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్ షరీఫ్(63) మరణించడంతో విషయం తెలుసుకున్న లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి స్థానికులతో కలిసి షరీఫ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు మైనార్టీ నాయకులు చాన్ భాషా, బాబ్జాన్, ఫరీద్ బాబా, రిజ్వాన్, హర్షాద్ సభాపతి తదితరులు ఉన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# స్త్రీ శక్తి పథకం.. సూపర్ సక్సెస్..

**- ప్రయాణీకుల భద్రత పరంగా రాజీ పడే ప్రసక్తే లేదు**
**- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి**



**విజయవాడ -సూర్య వాస్తవం, ఆగస్టు 20:** కూటమి ప్రభుత్వం మహిళామూర్తులకు సూపర్ సిక్స్ పథకం లో భాగంగా అందించిన మరో కానుక స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కోక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయమన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లో పథకం అమలు తీరును అధ్యాయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు.స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్ లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలో రద్దీకి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వలేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీమ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్విఘ్నంగా అమలు చేస్తామన్నారు.ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండెక్టర్ల కు బాడీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రికల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు.కొండ(ఘాట్ రోడ్) ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమ వుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తు న్నామన్నారు.

అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సు పై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులు, సిబ్బంది రెండు కళ్ళు వంటి వారని, వారి సంక్షేమం, రక్షణ బాధ్యతల్లో వెనక్కు తగ్గేది లేదన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ విషయం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలో కండెక్టర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌తో స్టార్టప్‌లకు సరికొత్త ఊపు

**- పారశాలలు, కళాశాలల్లో విస్తృత స్థాయిలో వర్క్ షాప్‌లు- యువతలో సమస్య పరిష్కార నైపుణ్యాలకూ ఊతం**
**- ఆర్‌టీఐహెచ్ స్పోక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ- సూర్య వాస్తవం,, ఆగస్టు 20 :** ఓ చిన్న ఆలోచన సరికొత్త ఆవిష్కరణకు ఆపై విజయవంతమైన పరిశ్రమ స్థాపనకు కారణమవుతుందని.. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)తో స్టార్టప్‌లకు సరికొత్త ఊపు వస్తుందని.. ఈ వినూత్న వ్యవస్థను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా విజయవాడ ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ స్పోక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎనికేపాడు ఆర్‌టీఐహెచ్ స్పోక్ కార్యాలయం నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు వంశీ ఆదిత్య (మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్), విట్ - అమరావతి డైరెక్టర్ జి.సోమశేఖర్, కె.రాజశేఖర్ (సీఈవో, హ్యాచ్‌ల్యాబ్ రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, ఏపీ), కె.లలిత ప్రసాద్ (సీఎఫ్‌వో, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్), ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతలకు, కొత్త ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్‌ను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారని.. దీనికి అనుసంధానంగా విజయవాడతో పాటు మొత్తం అయిదు ప్రాంతాల్లో స్పోక్స్‌లను ప్రారంభించినట్లు వివరించారు. పరిశ్రమల స్థాపనకు కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి అవసరమైన సహాయ సహకారాలు ఈ స్పోక్ ద్వారా అందించడం జరుగుతుందని.. పరిశ్రమలతో అనుసంధానించడంతో పాటు అవసరం మేరకు నైపుణ్య శిక్షణ, పెట్టుబడి వనరులు, మార్కెటింగ్ వ్యూహాలు ఇలా వివిధ అంశాల్లో మద్దతుగా నిలుస్తుందన్నారు. ఆలోచన అనేది ఎంత ఇన్నొవేటివ్‌గా ఉంటే వచ్చే ప్రొడక్ట్ కూడా అంతే ఇన్నొవేటివ్‌గా ఉంటుందని.. ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనే గొప్ప లక్ష్యాన్ని సాకారం చేయడంలో భాగంగా ప్రభుత్వం ఆర్‌టీఐహెచ్‌ను ప్రారంభించినట్లు వివరించారు. ఈ హబ్ ఓ అరుదైన అవకాశమని.. యువత సద్వినియోగం చేసుకోవాలని.. ప్రమోటర్లు, సహ ప్రమోటర్లు సహాయంతో స్పోక్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేయనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.



**దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి: 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్:** ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కృషిచేస్తున్నారని ఇందులో భాగంగా నేడు ఆర్‌టీఐహెచ్‌ను ప్రారంభించినట్లు 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. కామన్ వర్క్ ప్లేస్‌తో పాటు ఓ స్టార్టప్ స్వయం సమృద్ధి సాధించి ఆయా రంగాల్లో మంచి పారిశ్రామికవేత్తగా నిలదొక్కుకునేందుకు ఈ హబ్ చేయూతనందిస్తున్నారు. ఆధునిక శాస్త్రసాంకేతిక రంగాల్లోనూ నైపుణ్య శిక్షణ, మార్కెట్లో నిలదొక్కుకునే సామర్థ్యం అందించేందుకు దోహదం చేస్తుందన్నారు. స్టార్టప్ ఇండియాతో దేశం యూనికార్న్ కంపెనీల్లో వడివడిగా ముందుకెళ్తోందని.. స్టార్టప్‌ల పరంగా రాష్ట్రం కూడా ప్రగతి పథాన పయనిస్తుందని, ఆర్‌టీఐహెచ్ వంటి వినూత్న వేదికలు యువ టాలెంట్‌ను ప్రోత్సహిస్తాయని లంకా దినకర్ పేర్కొన్నారు.

**కొత్త ఆలోచనలతో సరికొత్త ప్రాజెక్టుల రూపకల్పన: జేసీ ఎస్.ఇలక్కియ :**ఔత్సాహిక యువత కొత్త ఆలోచనలతో ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నారని, వీరికి అన్ని విధాలా ఆర్‌టీఐహెచ్ హబ్, స్పోక్స్‌ల ద్వారా మద్దతు లభిస్తుందని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. విద్యార్థులు, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, సరికొత్త ఆవిష్కరణలు దిశగా నడిపించేందుకు రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ దోహదం చేస్తుందన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన యువత ఈ స్పోక్‌ను ఉపయోగించుకోవచ్చని వివరించారు. అదేవిధంగా ఆర్‌టీఐహెచ్ స్పోక్ నిర్మాణం, కార్యకలాపాలను కూడా జేసీ వివరించారు. కార్యక్రమంలో స్వార్న్ డ్రోన్స్ స్కాన్ క్యూర్, క్యూ ప్రకృతి, కిసాన్ కనెక్ట్, వా బ్రెయిన్, విన్‌స్పైర్, ది 99 కమ్యూనిటీ, డెమోక్రిటో, బుక్ మై సర్వీస్ వంటి 22 స్టార్టప్‌లు స్టాళ్లను ఏర్పాటు చేసి, తమ సేవలను వివరించాయి. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ గ్రామీణ తహసీల్దార్ బి.సుగుణ, వివిధ స్టార్టప్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.